
CHAITHANYA RATHAM SATURDAY 22 JULY 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ ప్రభుత్వం పరువు గురించి మాట్లాడడమే పెద్ద జోక్. నాలుగు ఏళ్ల మీ దిక్కుమాలిన పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ట ఎప్పుడో మంటగలిశాయి. రోజులో 24 గంటలూ ప్రజల గొంతు ఎలా నొక్కాలి అనే అరాచకపు ఆలోచనలు పక్కన పెట్టి... రాష్ట్రంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టండి.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



### తనది మరో చరిత్ర అంటున్న ముఖ్యమంత్రి

## జగ్గా భాయ్ అసలు చరిత్ర!

సమయ సందర్భాలుండవు.. ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నానోనన్న కనీస ఇంగిత జ్ఞానం ఉండదు... తన ప్రసంగాలు వింటున్నవారి వయసుతో నిమిత్తం ఉండదు. మరణించినవారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి పోయి చిరునవ్వులు చిందించే అసంబద్ధ వైఖరి.. అధికారిక సభలకు, పార్టీ సమావేశాలకు ఉన్న వ్యత్యాసం తెలియదు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుపై తన మనసులో పేరుకున్న ఈర్ష్య, కసి, కక్షలతో ఉచితానుచితాలు లేకుండా మాట్లాడే వ్యక్తే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.

8

### జగన్ ముద్దతివ్వదని మొదట సీటు వద్దన్నాను...

## కానీ బాబాయ్ ఒప్పించాడు

ప్రత్యేక కోర్టులో సీబీఐ ఫైనల్ రిపోర్ట్




6

### పవన్‌పై పరువు నష్టం కేసు

## బుద్ధిలేని చర్య

చంద్రబాబు



- వాలంటీర్ల ద్వారా వ్యక్తిగత వివరాల సేకరణను ప్రశ్నిస్తే కేసు పెడతారా?
- ప్రభుత్వ వ్యవస్థల దుర్వినియోగంపై ముందుగా జగన్‌పై కేసు పెట్టి విచారించాలి

అమరావతి (చైతన్యరథం): జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై ప్రభుత్వం కేసు పెట్ట డాన్ని టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు తీవ్రంగా ఖండిం చారు. పవన్‌పై కేసు పెట్టడం బుద్ధిలేని, నీతిమాలిన చర్య అంటూ మండిపడ్డారు. ఈ మేరకు శుక్ర వారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. తప్పులు చేస్తున్న తప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కూడా నేరం అనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని చంద్రబాబు ధ్వజ మెత్తారు. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావిస్తే దాడులు...

మిగతా 6లో..

- హిట్లర్ మాదిరిగా కక్షపూరితంగా వేధింపులు
- నన్ను, చంద్రబాబును జైల్లో పెట్టాలని ఉత్సాహం
- అధికారంలోకి వచ్చాక పేదకమ్మలను ఆదుకుంటాం
- కమ్మ సామాజికవర్గీయులతో ముఖాముఖిలో లోకేష్



4

### అణచివేత కుట్రతోనే

## కమ్మలపై జగన్ విషప్రచారం



గ్రీన్‌కో ప్రాజెక్ట్ ప్రమాదంలో నలుగురు కార్మికుల మృతి

## బాధాకరం

మృతుల కుటుంబాలను తక్షణం ఆదుకోవాలి: అచ్చెన్నాయుడు

6



7

### ట్రోల్ చేసే వాళ్ల ఇళ్లకెళ్లి

## చెప్పులతో సత్కరిస్తాం!

- ఎవరైనా తప్పుడు పోస్టులు పెడితే ఇంటికెళ్ల తంతాం
- అమ్మ అనే పదం కూడా జగన్ ప్రభుత్వంలో బూతుగా మారింది
- ట్రోలింగులకు ఏడుస్తూ పోస్టులు పెట్టొద్దు.. ఏడిపించే రీతిలో పోరాడాలి
- మహిళలను అవమానించేవారిపై అంతా ఏకమై ఉద్యమించాలి
- విజయవాడ వేదికగా టీడీపీ ఆధ్వర్యంలో మహిళా ఆత్మగౌరవ దీక్ష

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2136.7 కి.మీ. | 21-7-2023 నడిచిన దూరం: 16.4 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 161 వ రోజు




## 21-07-2023

**పోతవరం, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం (ప్రకాశం జిల్లా).**

**అమూల్ కోసం లక్షలాది పాడిరైతులను దెబ్బతీయడం న్యాయమా జగన్ రెడ్డీ?!**

ఈరోజు ఎర్రఓబునపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభించి, పెద్దారికట్ల శివార్లలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగు పెట్టాను. 3రోజులపాటు కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై ఎనలేని ఆదరాభిమానాలు చూపిన కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ధన్య వాదాలు. నికరంపల్లికి చెందిన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో కొండ కింద 20ఎకరాల భూమిని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆక్రమించి, తప్పుడు పత్రాలతో తన తమ్ముడు, అక్క పేరుతో రిజిస్టర్ చేయించుకున్నారు. దాని పక్కనే పూర్వం నుండి 10 గ్రామాల పాడిరైతులు, గొర్రెల కాపరులకు జీవనాధారంగా ఉన్న చెరువును కబ్జాచేశారని చెప్పాడు. సిఎస్ పురానికి చెందిన లక్ష్మీదేవి మాట్లాడు తూ మా గ్రామంలోని ప్రభుత్వ భూమిని గ్రామస్తులు మూగజీవాలకు మేతకు ఉపయోగిస్తున్నారు. అందులో కొంత వైసీపీ నేతలు కబ్జా చేసి ప్లాట్లువేసి అమ్మేశారు. మిగతాది కూడా అమ్మడానికి ప్రయత్నించగా, మేముకోర్టులో పిటిషన్ వేయడంతో న్యాయస్థానం స్టే ఇచ్చిం ది. ఇది మనసులో పెట్టుకుని వైసీపీ నేతలు ఈనెల 19న మాపై అట్రాసిటీ కేసు బనాయించారు. సర్పంచ్‌గా ఉన్న మా అమ్మ పద్మా వతిపైనా కేసులుపెట్టారని ఆవేదన వ్యక్తంచేసింది. పద్మాపురానికి చెందిన గూదూరి బాబు మాట్లాడుతూ నేను ఆటో తోలుకుంటూ జీవ నం సాగిస్తున్నాను. యువగళానికి టీడీపీ కార్యకర్తలను తీసుకెళ్లానని వైసిపి నేతలు కక్షగట్టారు. నాపై పోలీసులను పంపి ఓవర్ లోడింగ్ పేరుతో రూ.21,500 ఫైన్ వేశారని వాపోయాడు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ వైసిపి సైకోల వత్తిడితో టీడీపీ కార్యకర్తలు, ప్రజలను ఇబ్బంది పెట్టే పోలీసులు కఠిన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నాను.

పాదయాత్ర దారిలో పెద్దారికట్లకు చెందిన అక్కిదాసరి సునీత తమ కష్టాలను తెలియజేస్తూ... తాపీపని కోసం గుంటూరు వలస వెళ్లిన నా భర్త కరోనా సమయంలో ఇంటికి తిరిగివస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. బీమా సొమ్ము కోసం రెండేళ్లుగా తిరుగుతున్నా. వెలుగు కార్యాలయంలో అడిగితే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. బతకుబండి లాగడం కష్టంగా ఉందని కన్నీళ్ల పర్యంతమైంది. కొనకనమిట్లకు చెందిన సుబ్బరాయుడు తమ సమస్యను చెబుతూ... నాకు 4 గేదెలున్నాయి. కేంద్రంలో సరైన ధర రావడం లేదని టౌనుకెళ్లి ఇంటింటికీ తిరిగి పాలు అమ్ముకుంటున్నా. అమూల్ డైరీకి పాలు పోయనని చెప్పినందుకు నాకు రైతు భరోసా తొలగించారని వాపోయాడు. రాష్ట్రంలో లక్షలాదిమంది రైతుల ప్రయోజనాలను తాకట్టుపెట్టి వేలకోట్ల సహకార డెయిరీల ఆస్తులను ముఖ్యమంత్రి అమూల్ కు ధారాదత్తం చేస్తున్నారు. రాష్ట్రాన్ని జగన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా మార్చుకొని ఇష్టారాజ్యంగా పాలన సాగించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.

ఎర్రఓబునపల్లిలో కమ్మ సామాజికవర్గీయులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. నందనమారెళ్లకు చెందిన ప్రసాద్ మాట్లాడుతూ... నేను వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నా. వ్యక్తిగత పనులపై ఏ కార్యాలయానికి వెళ్లినా మాపై వత్తిళ్లు వస్తాయి. మీకు పనులు చేయలేమని నిస్సహాయత వ్యక్తంచేస్తున్నారు. మేము ఏం పాపం చేశామంటూ ఆవేదన చెందాడు. నాగ భూషణం మాట్లాడుతూ అమరావతిని కమ్మరావతిగా ముద్రవేసి గొంతునులిమి చంపేశారు, ఎపిని దిక్కులేని రాష్ట్రంగా తయారుచేశారని బాధపడ్డాడు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ గోగడ రత్తయ్య మాట్లాడుతూ... జగన్ నిధులు, విధుల్లేని కమ్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక పేద కమ్మలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని కోరాడు. ఎల్.ఎం.పురానికి చెందిన బొల్లా నరసింహారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 32 మంది కమ్మ డిఎస్పీలకు ప్రమోషన్లు ఇచ్చారని అబద్దాలు ప్రచారం చేశారు, అధికారంలోకి వచ్చాక తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు, కమ్మలపై కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని బాధపడ్డారు. గుంటూరు మదన్ మాట్లాడుతూ... వేలమందికి ఉపాధి కల్పించే అమర్ రాజాను తరిమేశారు. ఒంగోలు విజయ డైరీని మూసేసి, యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు. ఈ ప్రభుత్వం కమ్మవారినే కాకుండా యావత్ రాష్ట్రప్రజలను టార్గెట్ చేసిందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కమ్మలే కాదు, అన్నివర్గాలు బాధితులే. 160రోజుల సుదీర్ఘ పాదయాత్రలో అన్నివర్గాల ప్రజల వేదనలు చూశాను. సైకో పాలనలో బాధితులుగా మారిన ప్రతిఒక్కరికీ రాబోయే చంద్రన్న ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం: 2136.7 కి.మీ.

నిన్న నడిచిన దూరం: 16.4 కి.మీ.

162 వరోజు (22-7-2023)

పాదయాత్ర వివరాలు

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం (ప్రకాశం జిల్లా)

4.00 - పొదిలి శివారు పోతవరం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

4.10 - పోతవరంలో వైసిపి ప్రభుత్వ బాధితులతో సమావేశం.

4.55 - పొదిలి 4వవార్డులో స్థానికులతో సమావేశం.

6.00 - పొదిలి పాతబస్టాండుసెంటర్‌లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.

8.00 - కాటూరివారి పాలెంలో స్థానికులతో సమావేశం.

11.00 - తళ్లమల విడిది కేంద్రంలో బస.




### రావణ బ్రహ్మ

1961లో సీతారాముల కళ్యాణంలో రావణ బ్రహ్మ సన్నివేశంలో 10 తలలు సహజంగా ఏర్పడే సన్నివేశం కోసం 10 గంటల పాటు కదలకుండా సింగల్ షాట్ తీసిన మొండితనం పేరు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**ముఖ్యమంత్రితో ముఖాముఖి...**

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవటానికి 'డయల్ యువర్ సీయం' కార్యక్రమాన్ని 1997 ఏప్రిల్ 28న దేశంలోనే మొట్టమొదటిసారి చేపట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



మార్కాపురం శివారులో యువనేత లోకేష్‌కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు, అభిమానులు

# ఫ్లోరైడ్ సమస్య తీర్చండి : పెద్దారికట్ల గ్రామస్తులు



మార్కాపురం నియోజకవర్గం పెద్దారికట్ల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో చాలా సంవత్సరాల నుండి త్రాగునీటి సమస్య ఉంది. తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నాం. మా గ్రామంలో సీసీ రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. సైడు కాలువలు లేకపోవడంతో వర్షాకాలం చాలా ఇబ్బందిగా ఉంది. ముత్తరాజుపాలెం నుండి బాపతిపల్లి, గౌడబజారు నుండి గుంటూవారిపల్లి, కర్నావారి బజారు నుండి గరుంటువారిపల్లి, హరిజనపాలెంకు రోడ్లు సరిగా లేవు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యల్ని పరిష్కరించాలి.

### వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి కుళాయి ఇస్తాం...

గత ఎన్నికల సమయంలో బుగ్గలునిమురుతూ ముద్దులు పెడుతూ ప్రజలను వంచించిన జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలను పూర్తిగా గాలికొదిలేశాడు. జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలన కారణంగా గత నాలుగేళ్లుగా ప్రజలు నరకం చూస్తున్నారు. తనను ఎన్నుకున్న ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వలేని అసమర్థుడు జగన్‌రెడ్డి. గత టిడిపి ప్రభుత్వ హయంలో ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించాం. ఏపి చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికీ కుళాయి అందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలకు గతవైభవం కల్పిస్తాం.

## మా భూములు అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారు

**- చిన్నారికట్ల గ్రామస్తులు**

మార్కాపురం నియోజకవర్గం చిన్నారికట్ల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో తాగునీరు దొరకని గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ అధికారంలో ఉండగా ట్యాంకర్ల ద్వారా సకాలంలో మంచినీరు అందించేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ట్యాంకర్ యజమానులకు బిల్లులు ఆపేసి కక్షసాధిస్తున్నారు. గ్రామంలో 2వేల ఎకరాలు పోరంబోకు, ఇతర పొలాలు ఉన్నాయి. ఈ భూములను అధికారపార్టీ నాయకులు ఆక్రమించి పేదవాళ్లను భయపెడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ఖాళీభూములను పేదలకు ఇవ్వాలి. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. టీడీపీ సానుభూతిపరులకు సంక్షేమ పథకాలు నిలిపేశారు. వైసీపీ అరాచకాలను ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

### వైసీపీ నేతలు ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం..

రాజారెడ్డి రాజ్యాంగంలో ప్రజల ఆస్తులతోమాటపాటు మాన,ప్రాణాలకు కూడా రక్షణలేదు. సంక్షేమ పథకాలకు వైసిపి వారికి మాత్రమే ఇస్తూ జగన్ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడుపుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అడ్డగోలు దోపిడీ తప్ప ప్రజాసమస్యలపై దృష్టిసారించిన పాపాన పోలేదు.

ప్రజలకు గుక్కెడు నీళ్లందించలేని దివాలాకోరు ముఖ్యమంత్రి సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ ఏర్పాటుచేసి వైసిపి దొంగలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని, పేదలకు పంచుతాం. వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తాం, అమాయకులపై తప్పుడు కేసులు బనాయించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

**- కంభాలపాడు గ్రామస్తులు**

మార్కాపురం నియోజకవర్గం కంభాలపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామాన్ని పొదిలి నగర పంచాయతీలో కలపడం వల్ల ఉపాధిహామీ పథకం పనులకు దూరమయ్యాం. మాకు ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి. గ్రామంలో ఇంటింటికీ కుళాయిలు అందించి తాగునీరందించే ఏర్పాటుచేయాలి. ప్రభుత్వ ఇంటి స్థలాలు శ్మశానం ప్రక్కనే ఇచ్చారు. ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలి. గ్రామంలో వీధిలైట్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి. వెలిగొండ కాలువ ద్వారా మా గ్రామానికి నీరు అందించాలి. మా గ్రామంలో కొంతమందికి చర్మకారుల పెన్షన్లు రద్దు చేశారు. వాటిని పునరుద్ధరించాలి.

### ఉపాధి హామీపథకం వర్తింపుపై కేంద్రానికి లేఖ రాస్తా..

కేవలం పన్నుల బాదుడుకోసమే జగన్ ప్రభుత్వం శివారు గ్రామాలను పట్టణాల్లో కలిపింది. జగన్ దివాలాకోరు పాలనతో పట్టణాల్లో బ్లీచింగ్ పౌడర్, కరెంటు బిల్లులు కట్టడానికి నిధుల్లేని దుస్థితి నెలకొంది. సెంటుపట్టాల పేరుతో 7వేల కోట్లు దోచుకున్న జగన్ అండ్ కో పేదలకు ఆవాస యోగ్యం కాని స్థలాలను అంటగట్టడం దారుణం. పట్టణాల్లో విలీనంచేసిన శివారు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తింపుపై కేంద్రానికి లేఖరాస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చాక పేదలకు పక్కాఇళ్లు, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన పెన్షన్లన్నీ పునరుద్ధరిస్తాం.



చైతన్యరథం

# అణచివేత కుట్రతోనే కమ్మలపై జగన్ విషప్రచారం



- హిట్లర్ మాదిరిగా కక్షపూరితంగా వేధింపులు
- నన్ను, చంద్రబాబును జైల్లో పెట్టాలని ఉత్సాహం
- అధికారంలోకి వచ్చాక పేదకమ్మలను ఆదుకుంటాం
- కమ్మ సామాజికవర్గీయులతో ముఖాముఖిలో లోకేష్

కనిగిరి:హిట్లర్ యూదులను టార్గెట్ చేసినట్లుగా జగన్ కమ్మ సామాజికవర్గంపై కక్షగట్టాడు, ఒక సామాజికవర్గానికి బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాడు. ఎన్టీఆర్, చంద్రబాబు ఏనాడూ ఒక కులాన్ని దూషించలేదని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గం ఎర్రఓబునపల్లి లో కమ్మ సామాజికవర్గీయులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు. టిడిపి అందరి పార్టీ, కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అందరినీ అభివృద్ధి చెయ్యడం టిడిపి లక్ష్యం. జగన్ విధులు, నిధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా ప్రకారం నిధులు కేటాయించి, కమ్మ సామాజికవర్గంలో ఉన్న పేదలను ఆదుకుంటాం. 160 రోజులుగా అన్ని సామాజికవర్గాల ప్రజలను కలిసాను. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వైశ్య, బలిజ, బ్రాహ్మణ, రెడ్డి ఇలా అన్ని సామాజికవర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి కష్టాలు తెలుసుకున్నాను. అందులో భాగంగానే కమ్మ సామాజికవర్గం ప్రతినిధులతో కనిగిరిలో సమావేశం ఏర్పాటు చేశాం. జగన్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాడు. అలాంటి చిల్లర రాజకీయం మేం ఎప్పుడూ చెయ్యలేదు.

## కమ్మలపై కావాలనే తప్పుడు ప్రచారం

కేవలం అణచివేత కుట్రతోనే అక్కడ కమ్మ సామాజికవర్గపై జగన్ విషం చిమ్ముతున్నాడు, జగన్ గల్లీ నుండి ఢిల్లీ వరకూ టిడిపి హయాంలో 37 మందిలో 35 మంది కమ్మ సామాజికవర్గం వారికి ప్రమోషన్లు ఇచ్చారని అసత్య ప్రచారం చేసాడు. గవర్నర్ కి, రాష్ట్రపతి కి అబద్ధాలు చెప్పిన వ్యక్తి జగన్. టిడిపి హయాంలో ప్రమోషన్లు పొందిన 37 మంది డిఎస్పీల్లో కేవలం 5 గురు మాత్రమే కమ్మ సామాజికవర్గం వారు. మిగిలిన వాళ్లలో ఎక్కువ ఎస్సీ, బిసి సామాజికవర్గంకి చెందిన వారే ఉన్నారు. చంద్రబాబు రాముడు, రాజనీతి పాటిస్తారు. అందుకే అనేక అసత్య ఆరోపణలు చేసినా కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదు. నేను ఎవరిని వదిలిపెట్టను. అసత్య ఆరోపణలు చేసిన అందరి పైనా చర్యలు తీసుకుంటాం. న్యాయపరంగా పోరాడతాను.

## ఏ వర్గాన్ని జగన్ వదల్లేదు!

ఏ సామాజికవర్గాన్ని జగన్ వదలలేదు. ప్రశ్నించిన ప్రతి వారిని వేధిస్తున్నాడు జగన్. 10 తరగతి చదివే మిస్బా ని వేధించి వైసిపి నేతలు ఆత్మహత్య చేసుకునేలా చేశారు. హజీరా బీ అనే యువతి ని వైసిపి నేతలు రేప్ చేసి చంపేసారు. డాక్టర్ సుధాకర్ నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ ఎంతో మంది ఎస్సీలను వైసిపి నాయకులు వేధించి చంపేశారు. అమర్ రాజా లాంటి కంపెనీలను పని గట్టుకొని తరిమేశాడు. కమ్మలతోపాటు అన్ని సామాజికవర్గాల వారిని జగన్ వేధింపులకు గురి చేస్తున్నాడు. ఆఖరికి పోలీసులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితివచ్చింది.ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి, జగన్ కుల, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలి.

## ఆయనది ఫ్యాక్షన్ మెంటాలిటీ!

జగన్ ది ఫ్యాక్షన్ మెంటాలిటీ. జైలుకి వెళ్ళిన జగన్ కి సమాజంలో ఉన్న అందరినీ జైలుకి పంపాలి అనే కోరిక. అందుకే అందరిపై అక్రమ కేసులు పెడుతున్నాడు. ఒక్క జేసీ ప్రభాకర్ రెడ్డిపై 65 కేసులు పెట్టారు.అందుకే ఏపిలో ఉన్న పారిశ్రామికవేత్తలను వేధించి తరిమేస్తున్నాడు. ఆ కంపెనీలు అన్ని జగన్ అండ్ కో లాక్కుంటుంది. సన్న బియ్యం సన్నాసి నా తల్లిని అవమానిస్తే జగన్ రాక్షస ఆనందం పొందాడు. కనీసం అతన్ని తప్పు అని అడ్డుకోలేదు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వాడు జగన్. తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తాడా?

## కులం,మతం, ప్రాంతాల పేరుతో జగన్ చిచ్చు!

జగన్ కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడు. కులం పేరుతో రాజకీయం చేసి ముఖ్యమంత్రి అయిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. ఏపి నంబర్1గా ఉండాలి అనేది టిడిపి అజెండా. చంద్రబాబు ఏ రోజూ కులం, మతం, ప్రాంతం లేకుండా అభివృద్ధి చేశారు. ఇతర రాష్ట్రాల అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. మన రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే బాధేస్తుంది. పరిపాలన ఒకే చోట... అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి అనేది టిడిపి విధానం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించింది టిడిపి. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ హబ్‌గా రాయలసీమ, ఐటి హబ్‌గా విశాఖ ను అభివృద్ధి చేసాం. ప్రకాశం కి ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ ఇండస్ట్రీ తీసుకొచ్చాం. కనిగిరిలో వలసలు ఎక్కువ, రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా కనిగిరి వాళ్లు కనపడతారు. కనిగిరి నియోజకవర్గం లో తాగునీటి, సాగునీటి సమస్యలు తీర్చే బాధ్యత నాది.

## అమరావతిపై నాలుక మడతేశాడు!

రాజధాని గురించి అసెంబ్లీ లో జరిగిన చర్చ లో జగన్ అన్ని ప్రాంతాలకు మధ్య లో ఉండాలి, 30 వేల ఎకరాలు ఉండాలి అని మాట్లాడాడు. అమరావతికి మద్దతు ఇచ్చిన జగన్, అధికారంలోకి వచ్చిన వెంటనే మాటతప్పి, మడమతిప్పాడు. మూడు రాజధానులు అంటూ విశాఖ ని క్రైం క్యాపిటల్ గా మార్చేశాడు. వైసిపి ఎంపి కుటుంబాన్ని కిడ్నాప్ చేశారు. కర్నూలు లో ఒక్క ఇటుక పెట్టలేదు. అమరావతి కి భూములు ఇచ్చిన వారిలో ఎక్కువ ఎస్సీలు ఉన్నారు. 4 ఎస్సీ నియోజకవర్గాల పరిధిలో అమరావతి విస్తరించి ఉంది. అమరావతి లో ఇన్సైడర్ ట్రేడింగ్, పింక్ డైమండ్, 6 లక్షల కోట్ల అవినీతి అన్నారు. ఒక్క ఆరోపణ జగన్ నిరూపించలేకపోయాడు. 16 నెలలు చిప్పకూడు తిన్న జగన్ కి చంద్రబాబుని, నన్ను ఒక్క రోజైనా జైలు లో పెట్టాలనే ఆశ ఉంది.

## టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారు!

**- కమ్మ సామాజికవర్గీయుల ఆవేదన**

కమ్మ సామాజికవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో మమ్మల్ని టార్గెట్ చేసి మరీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. వ్యాపారాలు చేసుకునే కమ్మ సామాజికవర్గం ప్రతినిధులను ఇబ్బందులు పెడుతున్నారు. కమ్మ సామాజికవర్గాన్ని మాత్రమేకాదు.. ఎస్సీ, బీసి, మైనార్టీలు, ఎస్టీలు అందరూ బాధితులే. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 37 మంది కమ్మ డీస్పీలకు ప్రమోషన్లు ఇచ్చారు అని జగన్ ప్రచారం చేసాడు. మీరు దానిని ధీటుగా ఎదుర్కోలేకపోయారు. కమ్మ సామాజికవర్గంలో వెనుకబడిన వాళ్లు ఎంతో మంది ఉన్నారు. జగన్ కమ్మ కార్పొరేషన్ పెట్టాడే తప్ప నిధులు, విధులు లేవు. వారికి టిడిపి ప్రభుత్వం వచ్చాక సహాయం అందించాలి. కనిగిరి ఇంఛార్జి ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ... కమ్మ సామాజిక వర్గంలో కూడా పేదలు ఉన్నారు. వారిని కూడా ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.









చైతన్యరథం



# మార్కాపురం శివార్లలో జనసంద్రంగా యువగళం పాదయాత్ర

- పూర్ణకుంభంతో యువనేతకు ఘనస్వాగతం
- హారతులు, పూలవర్షంతో ముంచెత్తిన అభిమానులు
- నేడు పొదిలిలో బహిరంగసభ, లోకేష్ ప్రసంగం

**మార్కాపురం:** యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 161వ రోజు మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసంద్రాన్ని తలపించింది. కనిగిరి నియోజకవర్గంలో పూర్తిచేసిన పెద్దారికట్ల శివార్లలో మార్కాపురంలోకి ప్రవేశించిన పాదయాత్రకు కనీవినీ ఎరుగనిరీతిలో ఘనస్వాగతం లభించింది. మార్కాపురం ఇన్ చార్జి కందుల నారాయణ రెడ్డి నేతృత్వంలో పూర్ణకుంభంతో స్వాగతించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలతో యువ నేతను సత్కరించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో పెద్దారికట్ల రోడ్లు కిటకిటలాడాయి. పాదయాత్ర దారిలో యువనేతను అభిమానులు పూలవర్షంతో ముంచెత్తారు. భారీ స్వాగత ద్వారాలు, బాణా సంచామోతలతో పెద్దారికట్ల హెరెత్తింది. మహిళలు హారతులు పడుతూ,దిష్టితీస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. లోకేష్ తో ఫోటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. వివిధవర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. పాద యాత్రకు బయలుదేరే ముందుకు ఎర్రఓబునపల్లి క్యాంప్ సైట్ లో కమ్మ సామాజికవర్గీయులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఎర్రఓబునపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర పెద్దారికట్ల, చిన్నారికట్ల, కంభాలపాడు మీదుగా పొదిలి శివారు పోతవరం విడిది కేంద్రానికి చేరుకుంది. 161వరోజు యువనేత లోకేష్ 16.4కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాద యాత్ర 2136.7 కి.మీ. మేర పూర్తయింది. శనివారం పొదిలి పాతబస్టాండులో నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.



















### జగన్ మద్దతివ్వడని మొదట సీటు వద్దన్నాను...

# కానీ బాబాయ్ ఒప్పించాడు

**ప్రత్యేక కోర్టులో సీబీఐ ఫైనల్ రిపోర్ట్**

హైదరాబాద్ / అమరావతి (చైతన్యరథం): తన బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య రాజకీయ కారణాలతో జరిగిందని.. హత్యకు అవినాష్ కుటుంబానికి వివేకా వ్యతిరేకంగా నిలబడటమే కారణం కావచ్చని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సోదరి సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. ఈ విషయాన్ని సీబీఐ వివేకా హత్య కేసును విచారిస్తున్న హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు రెండవ అదనపు ఛార్జిషీట్‌కు సంబంధించి గత నెల 30న సమర్పించిన తుది రిపోర్టులో వెల్లడించింది. వివేకా హత్య కేసులో 259వ సాక్షి అయిన షర్మిల బాబాయ్ హత్యకు కుటుంబ, ఆర్థిక కారణాలు కాదని స్పష్టం చేసింది. హత్యకు కొన్ని నెలలు ముందు వివేకా బెంగుళూరులోని తమ ఇంటికి వచ్చి కడప ఎంపీగా పోటీ చేయాలని తనను కోరారని.. ఎంపీగా అవినాష్ పోటీ చేయొద్దని బాబాయ్ అనుకున్నారని ఈ మేరకు జగన్ ను ఒప్పిద్దామని చెప్పినట్లు షర్మిల తెలిపింది. సోదరుడు జగన్ తనకు మద్దతివ్వరని తెలుసు కనుక పోటీకి ఒప్పుకోలేదని, అయితే వివేకా ఒప్పించారని ఆమె సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించింది. బాబాయ్ వివేకా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటానికి సన్నిహితులే కారణమని.. కుటుంబంలో అంతా బాగుందని అనిపించినా లోపల కోల్డ్ వార్ ఉండేదని కూడా ఆమె తెలిపింది. ఎంపీగా వివేకా ఎందుకు పోటీ చేయాకూడదని అనుకున్నారన్న



సీబీఐ ప్రశ్నకు సమాధానంగా.. అమ్మ విజయమ్మపై గతంలో బాబాయ్ పోటీ చేయడంవలన బహుశ కడప ఎంపీ సీటు తనకు వస్తుందన్న నమ్మకం బాబాయ్ కు లేదని ఆమె చెప్పారు.

**వివేకా హత్య కేసు సాక్షిగా జగన్ అటెండర్ జి.నవీన్**

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఓఎస్‌డి అయిన పి.కృష్ణమోహన్‌రెడ్డి మరో సాక్షిగా ఇచ్చిన వాంగ్మూలంలో.. వివేకా హత్య జరిగిన రాత్రి వేకువ జామున సమావేశం జరుగుతుండగా అటెండర్ నవీన్ తనను బయటకు పిలిచి అవినాష్ రెడ్డి మాట్లాడుతారంటూ ఫోన్ ఇచ్చారని.. వివేకా మరణించారని.. బాత్ రూమ్‌లో ఆయన మృతదేహం ఉందని.. బాగా రక్తం కూడా ఉందని ఈ విషయం జగన్ కు చెప్పమని ఫోన్‌లో అవినాష్‌రెడ్డి చెప్పినట్లు సీబీఐకి తెలిపారు. అవినాష్‌తో 5 సార్లు ఎందుకు మాట్లాడారని సీబీఐ ప్రశ్నించగా జగన్‌రెడ్డి పర్యటన కోసమే అన్ని సార్లు ఫోన్ చేసి వుంటానని కృష్ణమోహన్‌రెడ్డి జవాబిచ్చారు. మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్‌కల్లం.. ఉదయం 5.30 గంటలకు జగన్ అటెండర్ తలుపు కొట్టి భారతి మేడపైకి రమ్మంటున్నారని జగన్‌కు చెప్పారని, బయటకు వెళ్లిన జగన్ 10 నిమిషాల తరువాత వచ్చి బాబాయ్ ఇకలేరని చెప్పినట్లు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపినట్లు సీబీఐ వెల్లడించింది. వివేకా హత్య కేసులో తాము స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్‌ను కేరళలోని త్రివేంద్రంలో ఉన్న అధునిక కంప్యూటింగ్ సెంటర్ కు పంపామని.. ఆ రిపోర్టు వస్తే మరిన్ని ఆధారాలు దొరుకుతాయని.. దాన్ని ప్రత్యేక కోర్టుకు అందజేస్తామని సీబీఐ తెలిపింది. వివేకా ఇంట్లో ఉండే వైఫై రూటర్లలో నిక్షిప్తమైన సమాచారాన్ని కూడా అమెరికాలోని నిపుణుల సాయంతో వెలికి తీసే ప్రయత్నంలో ఉన్నామని.. ఇప్పటికే ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వ సంస్థలతో కూడా చర్చించామని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఎంపీ అవినాష్‌రెడ్డిని 8వ ముద్దాయిగా పేర్కొన్న సీబీఐ.. వివేకా సోదరుడు వైఎస్ మనోహర్ రెడ్డి, పీఏ కృష్ణారెడ్డిల పాత్రకు సంబంధించి సరైన ఆధారాలు దొరకలేదని కోర్టుకు తెలిపింది.

## గ్రీన్‌కో ప్రాజెక్ట్ ప్రమాదంలో నలుగురు కార్మికుల మృతి బాధాకరం

**మృతుల కుటుంబాలను తక్షణం ఆదుకోవాలిః కె.అచ్చెన్నాయుడు**

అమరావతి (చైతన్యరథం): "కర్నూలు జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రీన్?కో ప్రాజెక్ట్ పనుల్లో మట్టిపెళ్లలు విరిగిపెడి నలుగుకు కార్మికులు మృతిచెందడం బాధాకరం. సదరు కంపెనీ భద్రతా ప్రమాణాలు పాటించనందునే ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది.తక్షణమే ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలుతీసుకోవాలి. మృతి చెందిన కార్మిక కుటుంబాలను తక్షణం ఆదుకోవాలి. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి. కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలు పాటించని సంస్థలపై చర్యలు తీసుకోవాలి." అని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు



## పవన్‌పై పరువు నష్టం కేసు బుద్ధిలేని చర్య

**చంద్రబాబు**



రాజకీయ పక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అనేది ఈ రాక్షస ప్రభుత్వ విధానం అయ్యిందన్నారు. ప్రభుత్వం అంటే జవాబుదారీగా ఉండాలని, ఈ అణచివేత ధోరణి మానుకోవాలని చంద్రబాబు హెచ్చరించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల వ్యక్తిగత వివరాలను వాలంటీర్ల ద్వారా సేకరించడాన్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే... కేసు పెడతారా? ప్రజల వ్యక్తిగత వివరాలు... కుటుంబ వ్యవహారాలపై ప్రభుత్వం సమాచారం సేకరించడమే తప్పు... పైగా దాన్ని దుర్వినియోగం చేయడం నీచాతినీచం. కేసు పెట్టాల్సి వస్తే ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న సీఎం జగన్ పై ముందు కేసు పెట్టి విచారణ జరపాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం పరువు గురించి మాట్లాడడమే పెద్ద జోక్‌గా ఉందని, నాలుగేళ్ల మీ దిక్కుమాలిన పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ట ఎప్పుడో మంటగలిశాయన్నారు. రోజులో 24 గంటలూ ప్రజల గొంతు ఎలా నొక్కాలి? అనే అరాచకపు ఆలోచనలు పక్కన పెట్టి... రాష్ట్రంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టండని చంద్రబాబు హితవు పలికారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, వ్యక్తిగత దాడి... మీ ప్రభుత్వ పాపాలను దాచిపెట్టలేవన్న ఆయన... ప్రభుత్వానికి ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలన్నారు.

## రెండవ రోజూ స్తంభించిన పార్లమెంట్

**ఉభయ సభలు సోమవారానికి వాయిదా**



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రెండవ రోజైన నిన్న కూడా ఎట్టి కార్యకలాపాలు జరగకుండానే ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. ప్రతిపక్ష సభ్యులు మణిపూర్ కల్లోలంపై ప్రధానమంత్రి ప్రకటన చేయాలని భీష్మించారు. లోక్ సభలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ డిమాండ్‌పై క్లుప్తంగా స్పందించారు. మణిపూర్‌లో మహిళల పట్ల జరిగిన దారుణాన్ని ప్రధానమంత్రి తీవ్రంగా నిరసించారని మణిపూర్ సమస్యను చర్చించటానికి తాము సిద్ధంగా వున్నామని.. ప్రతిపక్షాలు తమ మొండి పట్టును వీడాలని రాజ్ నాథ్ కోరినా ప్రతిపక్షాలు శాంతించలేదు.

ప్రతిపక్షాల ఆందోళనతో సభ మొదట 12 గంటల వరకు వాయిదాపడగా అనంతరం కూడా అదే పరిస్థితి కొనసాగడంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదావేశారు. ఆయన ప్రతిపక్షాల ధోరణి పట్ల అభ్యంతరం తెలుపుతూ ప్రభుత్వం చర్చకు సిద్ధంగా వున్నా ప్రతిపక్షాలు అంతరాయం కలిగిస్తున్నాయని ఆగ్రహం వెలిబుచ్చారు.

రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగటంతో మొదట మధ్యాహ్నం 2.30గంటల వరకు వాయిదా వేసిన ఛైర్మన్ జగ్ దీప్ ధంకడ్ సభను సోమవారానికి వాయిదా వేశారు. ప్రతిపక్ష సభ్యులు రాజ్యాంగవిలువలను కాపాడాలని,ఆందోళనలతో సమస్యలు పరిష్కారంకావని ఆయన అన్నారు.

చైతన్యరథం

# ట్రోల్ చేసే వాళ్ల ఇళ్లకెళ్లి చెప్పులతో సత్కరిస్తాం

- ఎవడైనా తప్పుడు పోస్టులు పెడితే ఇంటికెళ్లి తంతాం
- అమ్మ అనే పదం కూడా జగన్ ప్రభుత్వంలో బూతుగా మారింది
- ట్రోలింగులకు ఏడుస్తూ పోస్టులు పెట్టొద్దు.. ఏడిపించే రీతిలో పోరాడాలి
- మహిళలను అవమానించేవారిపై అంతా ఏకమై ఉద్యమించాలి
- విజయవాడ వేదికగా టీడీపీ ఆధ్వర్యంలో మహిళా ఆత్మగౌరవ దీక్ష



విజయవాడ (చైతన్యరథం): ట్రోల్ చేసే వాళ్ల ఇళ్లకెళ్లి చెప్పులు చూపించే రోజులు వచ్చాయని, అమ్మ అనే పదం కూడా జగన్ ప్రభుత్వంలో బూతుగా మారిందని టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించిన మహిళా ఆత్మగౌరవ దీక్షకు రాష్ట్రంలోని అన్ని పార్టీల మహిళా నేతలు దీక్షలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేకపోవడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం చేయడంపై నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మణిపూర్ ఘటనకు మించిన పరిస్థితులు నెలకొన్నాయని, జగన్ రెడ్డి అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని పలువురు మహిళా నేతలు వ్యాఖ్యానించారు.

**అవమానించిన వాళ్ల ఇళ్లకు వెళ్లి తన్ని వద్దాం : వంగలపూడి అనిత**

మణిపూర్ మహిళల కంటే దారుణమైన పరిస్థితిని ఏపీలో మహిళలు ఎదుర్కొంటున్నారని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే.. ఆయన భార్య గురించి జగన్ మాట్లాడతారని అనిత దుయ్యబట్టారు. తల్లుల పెంపకం బాగాలేదని ఓ మంత్రి.. ఒకటి రెండు రేపులకే ఇంత గొడవ అని మహిళా మంత్రులే మాట్లాడ్డడం విచారకరమన్నారు. వాలంటీర్లు మహిళలను వేధిస్తున్నారని సుమారు 500 కేసులు నమోదయ్యాయని, అయ్యన్నవంటి వాళ్లపై రేప్ కేసులు పెట్టడం దారుణమన్నారు. పెన్షన్ తీసుకునే వాళ్లు వృద్ధులే కాదు.. ఒంటరి మహిళలు కూడా ఉన్నారని, అమ్మ అనే పదం కూడా జగన్ ప్రభుత్వంలో బూతుగా మారిందని ధ్వజమెత్తారు. ఫిర్యాదులు చేసే కాలం పోయిందని.. ట్రోల్ చేసే వాళ్ల ఇళ్లకెళ్లి చెప్పులు చూపించే రోజులు వచ్చాయన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరగడం లేదన్నారు. ఎవడైనా తప్పుడు పోస్టులు పెడితే ఇంటికెళ్లి తంతామని హెచ్చరించారు. మహిళల ఆత్మగౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ట్రోలింగులకు ఏడుస్తూ పోస్టులు పెట్టొద్దు.. ఏడిపించే రీతిలో పోరాడాలి. ప్రతి శుక్రవారం ఆత్మగౌరవ దినోత్సవం అంటూ వాసిరెడ్డి పద్మ కార్యక్రమాలు చేపడుతున్నారని, తాము కూడా శుక్రవారమే ఆత్మ గౌరవ నిరసన దీక్ష చేపడుతున్నామని అనిత పేర్కొన్నారు. సోషల్ మీడియాలో భారతీరెడ్డిపై ఎవరో వ్యాఖ్యలు చేస్తే మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ తీవ్రంగా మనోవేదనకు గురై రౌంట్ టేబుల్ సమావేశం పెట్టడం తెలుసు గానీ, సామాన్య మహిళలకు అన్యాయం, అవమానాలు ఎదురైతే పద్మ ఎక్కడ దాక్కుంటుందో అర్థం కావడం లేదన్నారు. జగన్ పాలనలో మహిళలపై 1.14లక్షల నేరాలు, 490 దాడులు జరిగాయి. మహి ళలకు ఎక్కడ అన్యాయం జరిగినా పోలీస్ స్టేషన్లకు వెళ్లొద్దు... నాకు ఫోన్ చేయండి. ఎన్ని కేసులు పెట్టి నా ఎదుర్కోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అవ మానించిన వాళ్ల ఇళ్లకు వెళ్లి తన్నివద్దాం అని అనిత పిలుపునిచ్చారు. పోలీసులు, డీజీపీ, అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి వల్ల రాష్ట్ర మహిళలకు రక్షణ దొరకడం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దేశంలో మహిళలపై అరాచకాల్లో ఏపీ మొదటి స్థానం : పీతల సుజాత, మాజీ మంత్రి**

జగన్ ప్రభుత్వంలో మహిళలపై అరాచకాలు పెరిగాయని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మహిళల ఆత్మ గౌరవ దీక్ష శిబిరంలో మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై అరాచకాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉందని.. జగన్ సిగ్గుపడాలన్నారు. తెలుగు మహిళలు దేనికీ భయపడే ప్రసక్తే లేదని తెలిపారు. ఫేక్ పోస్టులు, తప్పుడు రాతలు రాసే వారు తమ కుటుంబ సభ్యులను గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. వైసీపీ నేతలు ఫేక్ పోస్టులను కొనసాగిస్తే వాళ్ల ఇళ్లకు తెలుగు మహిళలు వెళ్లి చెప్పులతో బడితపూజ చేయడానికి వెనుకాడరని హెచ్చరించారు.

**మహిళలను బూటు కాలితో తన్నించిన చరిత్ర జగన్ రెడ్డిది : అచంట సునీత**

జగన్‌రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని టీడీపీ మహిళానేత అచంట సునీత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను బూటు కాలితో తన్నించిన చరిత్ర జగన్ రెడ్డిదని, సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ చేపట్టిన అంగన్వాడీలపై పోలీసులు బూటు కాళ్లతో తన్నారు.

**విష సంస్కృతికి తెర తీసిన వైసీపీ : గద్దె అనూరాధ**

స్వాతంత్ర్యపోరాటం చేసిన మహిళలకు ఏమాత్రం తగ్గకుండా అరాచక పాలనపై తెలుగు మహిళలు పోరాడుతున్నారని టీడీపీ మహిళా నేత గద్దె అనురాధ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలను ట్రాక్టర్ తో గుద్దే చంపడం, ఇళ్లు కూల్చి వేధించడం, సీబీఐ కేసులు పెట్టి వేధించడం వంటి విష సంస్కృతికి తెరలేపారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలు మదర్ థెరిస్సాలు మాత్రమే కాదు మహంకాళిలా మారగలరని నిరూపించాలి. మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

**మహిళలు తిరగబడాల్సిన సమయం వచ్చింది : కొనకళ్ల నారాయణరావు**

జగన్మోహన్‌రెడ్డి చేతకాని పరిపాలన వల్ల మహిళలు రోడ్డు మీదకురావాల్సి వచ్చిందని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు వ్యాఖ్యానించారు. తెలుగు మహిళల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన... ప్రభుత్వం అదుపుచేయలేని పరిస్థితులు వచ్చినప్పుడు కడుపు మంటతో మహిళలు ఇలా తిరగబడాల్సి వస్తుందన్నారు.మహిళలు ఎక్కడా తగ్గొద్దు... మీ న్యాయ పోరాటాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని నారాయణ భరోసా కల్పించారు.

**ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

జగన్ రెడ్డి మహిళా భద్రతను గాలికొదిలేశాడు. దోచుకోవడం-దాచుకోవడం మినహా జగన్ రెడ్డికి మహిళా రక్షణ పట్టడంలేదు. తోటి మహిళలు... జగన్‌రెడ్డి భార్య, తల్లి లాంటి వారు కాదా? పోలీసులు వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తూ బాధితులను పట్టించుకోవడం లేదు. వచ్చే ఎన్నికల్లో మహిళలు జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి

**దిశా చట్టం ఏమైంది జగన్ రెడ్డీ?: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

నాలుగేళ్లుగా రాష్ట్రంలో మహిళలు ధైర్యంగా పరిస్థితి ఉందా? దిశా చట్టం ఏమైంది జగన్ రెడ్డీ? అత్యాచారాలు యాధృచ్ఛికమని వైసీపీ మహిళా మంత్రులు మాట్లాడటం సిగ్గుచేటు కాదా?పోలీసులు నిందితులను వదిలేసి బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెడుతున్నారు.

**అక్కచెల్లెమ్మలు అంటూనే అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారు : మాలతి, లోక్ సత్తా పార్టీ**

జగన్మోహన్ రెడ్డి మహిళలకు గౌరవం లేకుండా చేస్తున్నాడు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోయాయి. సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ ఘటనలపై ఇళ్లల్లో ఉన్న మహిళలంతా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అసమర్థతను గుర్తిస్తున్నారు. అక్కచెల్లెమ్మలు అంటూనే జగన్మోహన్‌రెడ్డి మహిళల పై అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిని ప్రోత్సహిస్తున్నారు. మహిళలను పార్టీలతో ముడిపెట్టి చూడడం సరికాదు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ మా ధన్యవాదాలు.

**పి.దుర్గాభవాని, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి:**

మహిళల ఆత్మగౌరవాన్ని హరించే శక్తులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. మణిపూర్‌లో యావత్ దేశం తలదించుకునేలా మహిళలను నగ్నంగా ఊరేగించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డిపాలనలో వంటింటికే మహిళలను పంపుతున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన పరిస్థితులు నేడు ఏపీలో దాపురించాయి. సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెట్టేవారికి ఆ ధైర్యం ఎవరు ఇస్తున్నారు?

**రావి సౌజన్య, జనసేన నాయకురాలు**

రాష్ట్రంలో వైఎస్ భారతీరెడ్డి ఒక్కరే మహిళా? వైసీపీ గురించి మాట్లాడాల్సి వస్తే ముందుగా రోజా గురించి మాట్లాడాలి. ఆడబిడ్డకు కష్టమొస్తే గన్ కంటే ముందు వస్తాడన్న జగన్ ఎక్కడో రోజా చెప్పాలి. వేరే వారికి అవమానం జరిగితే వెటకారం చేసే రోజా తన కుటుంబంపై ఆరోపణలు వస్తే తట్టుకోలేకపోతోందా? జగన్ రెడ్డి, వైసీపీ నేతలను మహిళలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.

## తనది మరో చరిత్ర అంటున్న ముఖ్యమంత్రి

# జగ్గా భాయ్ అసలు చరిత్ర!



సమయ సందర్భాలుండవు.. ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నానోనన్న కనీస ఇంగిత జ్ఞానం ఉండదు... తన ప్రసంగాలు వింటున్నవారి వయసు తో నిమిత్తం ఉండదు. మరణించినవారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి పోయి చిరునవ్వులు చిందించే అసంబద్ధ వైఖరి.. అధికారిక సభలకు, పార్టీ సమావేశాలకు ఉన్న వ్యత్యాసం తెలియదు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుపై తన మనసులో పేరుకున్న ఈర్ష్య, కసి, కక్షలతో ఉచితా నుచితాలు లేకుండా మాట్లాడే వ్యక్తే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.

శుక్రవారం నాడు నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో చేనేతవారికి ఆర్థిక సహాయాన్ని విడుదల చేస్తూ మరీ దిగజారి మాట్లాడారు ముఖ్య మంత్రి. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, శాసన సభ్యుడు బాలకృష్ణ, తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై స్థాయి మరచి వ్యాఖ్యలు చేశాడు జగన్ రెడ్డి. ఓటమి భయంతో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జగన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

వెంకటగిరి సభలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరో విడ్డూరానికి పాల్పడ్డాడు. తన నాలుగేళ్ల పాల నలో చేపట్టిన ఐదారు పనులను వివరిస్తూ పలు మార్లు 'ఇదీ మన చరిత్ర' అంటూ తానేదో మరో చరిత్రను సృష్టించినట్లు మాట్లాడాడు. 30లక్షల ఇళ్లు కట్టటం, ఇచ్చిన హామీలు దాదాపు పూర్తిగా నెర వేర్చటం, 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇవ్వటం, ఆర్టీసీని ప్రభుత్వంలో కలపటం, 4 పోర్టులు మరి యు 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడమే తన మరో చరిత్రకు తార్కాణాలని ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేశాడు జగన్‌రెడ్డి.

ఈ సందర్భంగా తనస్వీయ చరిత్రకు సంబం ధించి జగన్‌రెడ్డి చెప్పకుండా దాచిన వాస్తవాలను గమనిస్తే.. ఆయన అసలు చరిత్ర యొక్క నిజస్వ రూపం వెల్లడౌతుంది. ఆ వివరాలు:

1. ముఖ్యమంత్రిగా ఉన్న తండ్రి అధకారాన్ని అడ్డం పెట్టుకొని 'నీకిది... నాకది' అంటూ వేలాది కోట్ల అక్రమార్జన చేసి 11 సీబీఐ, 8 ఈడీ కేసుల్లో ప్రధాన నిందితుడై 16 నెలలు జైలు జీవితం గడిపిన ఘన చరిత్ర జగన్ రెడ్డిది.
2. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తండ్రి శవం పక్కనే ముఖ్యమంత్రి పదవి కోసం మంతనాలు జరిపిన అధికార లాలస జగన్ ది.
3. తన తండ్రి రాజకీయ ఎదుగదలకు, రెండుసార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టటానికి కారణమైన కాంగ్రెస్ పార్టీని వీడి అమితమైన అధికార వాంఛతో, భారీ అక్రమ సంపాదన అండతో సొంత దుకాణం పెట్టుకున్న జగన్ రెడ్డి.
4. పాదయాత్రలో 600కుపైగా హామీలిచ్చి, 128తో మేనిఫెస్టో ప్రకటించి కేవలం నవరత్నాల పేరుతో ప్రజలను మోసగించిన నైజం. తనకు బైబిల్ సమానమని చెప్పే నవరత్నాల కింద 40 హామీలిచ్చి.. వాటిలో 39ని తాను చెప్పిన మేరకు అమలు చేయకపోయినా.. మాట తప్పను, మడమ తిప్పను అంటూ నిత్యం అసత్యాల ప్రస్థానం.
5. ప్రతిపక్ష నాయకునిగాను, పాదయాత్రలోనూ కుల పిచ్చితో చెలరేగి పలు అబద్ధాలాడి అధికారంలోకి వచ్చాక సొంత కులానికి అగ్ర తాంబూలమిస్తూ.. నవ్యాంధ్రకు తన కులానికి చెందిన నలుగురిని సామంత రాజులుగా నియమించి ఇతర కులాలను అణగద్రొక్కడమేకాక, విచ్చలవిడిగా దోచుకుంటున్న దోపిడీదారు ముఖ్యమంత్రి.
6. అధికారంలోకి వచ్చిన అనతి క్షణాల్లోనే గత ప్రభుత్వం నిర్మించిన 'ప్రజావేదిక'ను ధ్వంసం చేసి నవ్యాంధ్రలో తన విధ్వంసక పాలనకు తెరతీసిన ఆలోచనా రాహిత్యం ఆయనది.
7. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులకు, మంత్రులకు కూడా అపాయింట్ మెంట్లు ఇవ్వకుండా పబ్జీ ఆడుకుంటూ పరిపాలనను గాలికొదిలేసిన బాధ్యతా రాహిత్యం.
8. నవ్యాంధ్రకు ప్రగతిరథంగా నిలబడగలిగిన రాజధాని అమరావతికి మద్దతిచ్చి.. అనతికాలంలోనే మాట తప్పి, మడమ తిప్పి తన కుటిలత్వంతో మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెరతీసి రాజధాని లేని రాష్ట్ర వాసులుగా నవ్యాంధ్ర ప్రజల పరువు బజారుకీడ్చిన జగన్ రెడ్డి వికృత క్రీడ ఆయన చెప్పుకుంటున్న మరో చరిత్రకు ఒక నిదర్శనం.
9. ల్యాండ్, శాండ్, మైన్, వైన్.. కాదేదీ దోపిడికి అనర్హం అంటూ తన కనుసన్నలలో భారీ కబ్జాలను, దోపిడిని చేయిస్తున్న అవినీతి, దోపిడి శిఖామణి జగన్ రెడ్డి
10. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల పై మున్నెన్నడూ లేనివిధంగా దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నా కనీసం ఒక్క ఘటనలో కూడా స్పందించకుండా తనకు ఏమాత్రం సానుభూతి గుణం లేదని నిరూపించుకున్న సైకో మనస్తత్వం.
11. తన అరాచక, విధ్వంసక పాలనతో విసిగి ప్రశ్నిస్తున్న ప్రజలను, ఉద్యమిస్తున్న ప్రతిపక్షాల పై పోలీసుల దమనకాండతో వారి గళం నొక్కుతున్న అప్రజాస్వామికవాది జగన్ రెడ్డి.
12. బటన్ నొక్కుడు సంక్షేమం పేరుతో పేదలను మోసగిస్తూ.. ఒక చేత్తో పది రూపాయలిస్తూ మరో చేత్తో వంద రూపాయలు లాక్కుంటూ.. నాణ్యతలేని జే బ్రాండ్ల మద్యం వ్యాపారాన్ని నగదు చెల్లింపులతో విశృంఖలంగా చేయి స్తూ.. విద్యుత్ ధరలను విపరీతంగా పెంచేసి పేదవారిని కూడా తన దోపిడీ వస్తువులుగా మార్చుకొని, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి పేదల బ్రతుకులు భారమైనా వారికి ఏమాత్రం అండగా నిలబడని పెత్తందారీ జగన్ రెడ్డి
13. కమీషన్ల కక్కుర్తి, కులగజ్జితో రాష్ట్రంలో నెలకొన్న పరిశ్రమలను పారదోలి, కొత్త పెట్టుబడులు రాకుండా అడ్డుకుని ఆర్థిక విధ్వంసానికి పాల్పడి పేదలు, నిరుద్యోగులు, యువత జీవితాల్లో అంధకారం నింపిన కిరాతకుడు నేటి ముఖ్యమంత్రి.
14. సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి అస్మదీయుల గొడ్డలి వేటుకు బలైనా దాన్ని కప్పిపుచ్చి.. ఆయన మరణానికి గుండెపోటే కారణమని మొదట పబ్లిక్ గా చెప్పి తర్వాత రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబుపై ఆరోపణలు చేసిన నీతి రాహిత్యం జగన్ ది.
15. తాను చర్లపల్లి జైల్లో ఉన్నప్పుడు అమ్మ విజయమ్మను, చెల్లెలు షర్మిలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని అధికారంలోకి వచ్చాక వారిని పూర్తిగా గాలికొదిలేసిన నయవంచకుడు, మహిళా వ్యతిరేకి ముఖ్యమంత్రి.
16. ప్రభుత్వ పాఠశాలల్లో సుద్ద ముక్కలు(చాక్ పీసులు) లేకపోయినా మరియు పదవ తరగతి విద్యార్థులు 5వ తరగతి పుస్తకాలు చదవలేకపోయినా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస అవసరాలకు వాడే బిళ్లలు, మందులు దొరకకపోయినా.. ఆక్స్ ఫర్డ్, కేంబ్రిడ్జ్ ల స్థాయికి విద్యా ప్రమాణాలు పెంచుతామని, ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తానంటూ ప్రగల్భాలు
17. పేదలకు 30 లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి లక్ష్యానికి బహుదూరంగా నిలిచిపోయి.. గత తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు పూర్తిచేసిన 3 లక్షల టిడ్కో ఇళ్లను కూడా గత నాలుగేళ్లుగా పేదలకు అందించని పేదల వ్యతిరేకత మరియు పెత్తందారీతనానికి ప్రతీక జగన్ రెడ్డి.
18. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర వ్యాప్తం గా పాదయాత్ర చేసి.. ముఖ్యమంత్రి అయ్యాక ఆయా ప్రాంతాల ప్రజలను పలు నిర్బంధా లకు గురిచేస్తూ, పరదాల మాటున ప్రయా ణం చేస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపిం చిన ప్రజల పట్ల తన విశ్వాస రాహిత్యాన్ని, అభద్రతను ప్రకటించుకుంటున్న నైజం
19. ఒక్క ఛాన్స్ అంటూ తాను కోరిన మేరకు ప్రజలు స్పందించగా.. లోక్ సభలో 22 మంది, రాజ్యసభలో 9 మంది వైసీపీ సభ్యు లుండగా, పలు కేసుల నుండి తనను తాను రక్షించడానికి, రాష్ట్ర ప్రయోజనాల కోసం కనీసం ఒక్క విషయంపై కూడా గట్టిగా ప్రయత్నించి సాధించలేని రాజకీయ నిస్సహాయత జగన్ ది.
20. అసమర్థ పరిపాలన, అవగాహనా రాహిత్యం, ఆర్థిక అరాచకత్వాలతో నవ్యాంధ్రను అప్పుల కుప్పగా మార్చి పేదలు, యువత భవితను తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరో చరిత్ర రాయటానికి ఏమాత్రం అర్హుడు కాడు.

దోపిడీ, హింస, నిరంతర పరపీడన, సానుభూతి రాహిత్యాలకు నిలువెత్తు నిదర్శనంగా తనను తాను సాక్షాత్కరించుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.. పాత సినిమాల్లో గళ్ల లుంగి, నడుముకు బెల్టు, చేతిలో కత్తి, మెడలో ఎర్ర రుమాలు, ముఖంలో క్రూరత్వాలతో కనిపించిన విలన్ తో సమానమంటూ ప్రజలు ఆయనను 'జగ్గా భాయ్'గా పిలవటం మొదలుపెట్టారు.

కావున ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిన్న వెంకటగిరి లో చెప్పుకున్న మరో చరిత్ర జగ్గా భాయ్ చరిత్రే.

సంపాదకీయం
చైతన్యరథం

## నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలు అని

# బులిపించడం ఒక నాటకం!

సీయం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వేదికలపై నా ఎస్సీ, నా ఎస్టీ,నా బీసీలు అంటూ బులిపించడం బూటకమే కాదు, ఒక నాటకం అని అర్థం అవుతుంది. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ వర్ణించడం చూసిన వారికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి వారిపై ఎంత ప్రేమ వుందో అనుకొంటారు. కానీ అది ఒక పక్క మాత్రమే, మరో పక్క ఆయనలో వున్న అంతర్ముకుదుని చాలా మంది చూసి వుండరు. జగన్ పార్టీలో కానీ,ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రులకు ఎక్కడా ప్రాధాన్యత ఉండదు. జగన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు తప్ప ఇతర సామాజిక వర్గ మంత్రులకు, ఎమ్మెల్యేలకు వీసమంత విలువ ఇవ్వరని ఆ సామాజిక వర్గాల వారు వాపోతుంటారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న మానసిక బానిసత్వం జగన్ రెడ్డి మంత్రివర్గంలో పెత్తందారీ పోకడ స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రజాస్వామ్యం ముసుగులో రాచరికం రాజ్యమేలుతోంది. మంత్రుల విధులు, బాధ్యతలను వారు స్వేచ్ఛగా నిర్వహించుకునే అవకాశం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారే ప్రభుత్వంలో పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రుల విధుల్లో జోక్యం చేసుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులను బానిసలుగా, భజంత్రీలుగా మార్చారు. కేబినెట్‌లో ఇతర సామాజిక వర్గ మంత్రులతో సంబంధం లేకుండా, తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడం నడిపించడం పెత్తందారీ వ్యవస్థలో భాగం కాదా జగన్ రెడ్డి గారు? అసలు మీ కన్నా పెత్తం దారులు ఎవరన్నా వున్నారా? ఆయన సామాజిక వర్గం మంత్రులు తప్ప ఇతర సామాజిక వర్గ నేతలు నేరుగా జగన్‌ను కలిసే పరిస్తితి లేదని సమాచారం.కనీసం మంత్రివర్గ సమావేశాల్లో తమ శాఖకు చెందిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అనుకొంటారు. కానీ అక్కడ కూడా సీఎంవో కార్యదర్శికి చెప్పండనే సమాధానం వస్తుందని వెనుకబడిన వర్గాలకు చెందిన మంత్రులు అంటున్నారు. సీఎం జగన్ వస్తుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన ఎంపీలు గుమ్మం బయటే క్యూలో నిలబడి వేచి చూడాల్సిన దుస్థితి. జగన్ ఓట్ల కోసం జపించేది బడుగు,బలహీన వర్గాలు,తపించేంది మాత్రం తన సామాజిక వర్గం ప్రయోజనం కొరకు అని అర్థం అవుతుంది. పార్టీలో, ప్రభుత్వంలో తన సామాజిక వర్గం వారిని ఒకలా, ఇతర సామాజిక వర్గాల వారిని మరొకలా చూస్తారని జరుగుతున్న పరిణామాలే ఉదాహరణలు. ఇతర సామాజిక వర్గాల మంత్రులు, అలంకార ప్రాయంగా, అచేతనంగా మిగిలిపోయి విలువలేకుండా పడి వుంటున్నారు జగన్ క్యాబినెట్‌లో. జగన్ పాలనలో రాచరికం రాజ్యమెలుతుంది. పెత్తనం అంతా సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, ఎస్.వి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వంటి వారే చెలాయిస్తున్నారు. ఈ అయిదుగురు దే రాజ్యం. పార్టీలో, ప్రభుత్వం లో వారికే భాధ్యతలు అప్పగిస్తారు. పార్టీలో ఏదైనా సమస్య వస్తే రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మాత్రమే వాటిని పరిష్కరించేలా జగన్ ఆదేశాలు ఇస్తారు తప్ప ఉప ముఖ్యమంత్రులుగా వున్న ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన కె.నారాయణస్వామికి, మైనారిటీ వర్గానికి చెందిన అంజాద్ బాషాకు గానీ కీలక బాధ్యతలేవీ అప్పగించరు. సీనియర్ నాయకుడు వెనుకబడిన వర్గానికి చెందిన బొత్స సత్యనారాయణకు ఏ భాధ్యత అప్పగించరు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును తిట్టాలన్నప్పుడు మరో సామాజిక వర్గం వారిని వాడుకొంటారు తప్ప ఆ సామాజిక వర్గం వారికి ఏ భాధ్యత అప్పగించరు. ఏస్సీలకు, ఎస్టీలకు, బిస్సీలకు పదవులు ఇచ్చినా వారికి అధికారాలు ఏమి ఇవ్వలేరు. తాడేపల్లి కేంద్రంగా సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలు ఇస్తుంటారు. అంతే కాదు ఎస్సీ, ఎస్టీ, బిస్సీ, మైనార్టీల నియోజక వర్గాల్లోకూడా రెడ్డి సామాజిక వర్గ నాయకులదే పెత్తన మంతా.ప్రభుత్వ కార్యక్రమాల్లో కానీ, జిల్లాల్లో శంకుస్థాపనలు కాని రెడ్డి సామాజిక వర్గీయుల చేతులు మీదుగా జరుగుతున్నాయని ఇతర సామాజిక వర్గం వారు వాపోతున్నారు. నేతిబీరలో నెయ్యి వుండేది ఎంత నిజమో, జగన్ పార్టీలో,ప్రభుత్వంలో సామాజిక న్యాయం వుండేది కూడా అంతే నిజం. పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ బడుగు, బలహీన వర్గాలను అట్టడుగు స్థానంలో, సొంత సామాజికవర్గం వారిని మాత్రం అత్యంత కీలక స్థానాల్లో వుంచుతారని,ఆ పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు చూస్తే అర్థం అవుతుంది. వైసీపీలో సామాజిక న్యాయం ఏస్థాయిలో ఉందో అర్థమవుతుందని రాజకీయ విశ్లేషకులు కూడా అంటున్నారు. ఇతర సామాజిక వర్గ మంత్రులను ఆడమన్నట్లు ఆడే తోలుబొమ్మ లను చేశారు. సలహాదారులు మాట్లాడుతుంటే, సీనియర్ మంత్రులు కూడా చేతులు కట్టుకొని బొమ్మల్లా నిలబడి వుండటం చూస్తున్నాము. ఇతర సామాజిక వర్గ మంత్రులను, ఉప ముఖ్యమంత్రులను బొమ్మలను చేసి పేపర్ ఆఫీసులో పని చేసిన గుమస్తాలతో పరిపాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధపాలనకు సమాధి కట్టి సలహాదారులకు పెత్తనం అప్పగించారు. సమస్త పాలనా యంత్రాంగాన్ని సలహా దారుడే శాసిస్తున్నారు. ప్రతి విషయాన్ని గుమస్తాలు మాట్లాడటం తప్ప ఏ మంత్రి కూడా జగన్ ముందు నోరువిప్పి మాట్లాడలేని పరిస్థితి. కొందరు మంత్రులకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుని తిట్టడం తప్ప వారికేమి తెలియదు చేతకాదు కూడా. కనీసం వారి శాఖలో ఏం జరుగుతుందో వారికి తెలియదు. వారి శాఖల రివ్యూ చేయలేరు. వారి శాఖలపై ప్రెస్‌కి నాలుగు మాటలు చెప్పలేరు. మంత్రుల శాఖలపై కూడా సలహాదారులే స్పందిస్తున్నారు. మంత్రులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. అసలు కేబినెట్ మంత్రులను సెక్రటేరియట్‌కు కూడా పోకుండా తాడేపల్లి కిచెన్ నుంచే జగన్ పాలన చేస్తున్నారు. కేబినెట్ నిర్ణయాల్లో, కీలక అంశాల్లో అసలు మంత్రులకు భాగస్వామ్యం వుండదు. ఇది ప్రజాస్వామ్యాన్ని చెరబట్టడమే అవుతుంది రాష్ట్రంలో పెత్తందారులకు ప్రతి రూపం అయిన జగన్ రెడ్డి పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అని బూర్జువా భావజాల లక్షణాలను పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి అనడం విడ్డూరంగా వుంది. అంబేద్కర్ ఆత్మ క్షోభించే విధంగా ఆయన ఆశయాలకు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారు. జగన్ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఖుర్చీలలో పైన కూర్చొని ఉంటే.. బడుగు, బలహీన వర్గాల మంత్రులు చేతులు కట్టుకుని నిలబడి ఉండటం జగన్ రెడ్డి పెత్తందారీ విధానానికి అద్దం పడుతోంది. జుగుప్సాకరమైన కుల వివక్షతను పెంచి పోషిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజలను సాంఘికంగా, సామాజికంగా,ఆర్థికంగా విభజించారు. సంపద సృష్టించడం చేతగాక సంపద సృష్టించే కంపెనీలు, సంస్థలకు సైతం కుల ముద్ర వేసి తరిమేసిన ఘన చరిత్ర జగన్ రెడ్డిదే. రాష్ట్రంలో కుల వ్యవస్థలో కనిపించే మానవ క్రౌర్యానికి, నియంతృత్వానికి పరాకాష్ట అంటరాని తనం, అస్పృశ్యత. అది దేశంలో కనమరుగవు తుంటే. కానీ రాష్ట్రంలో మీ హయాంలో వాటి భౌతికరూపాలు, లక్షణాలు చాలా స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దీనికి యావత్ జాతి సిగ్గుతో తలదించుకోవాలి. పెత్తందార్లు, పేదల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలకు దారీతీయడం మీ దివాలకోరు పరిపాలన విధానం కాదా జగన్ రెడ్డి గారు? ఏది ఏమైనా సీయం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వేదికలపై నా ఎస్సీ, నా ఎస్టీ,నా బీసీలు అంటూ బులిపించడం బూటకమే కాదు, ఒక నాటకం అని ఆయన చర్యలు అర్థం అవుతుంది. ఓట్ల కోసం చావు తెలివితేటకతో ఇతర సామాజిక వర్గాలను ఏమారుస్తున్న జగన్నాటకాలను ప్రజలు అర్థం చూసుకోగలరని ఆశిస్తున్నాను.

## యుకె ఎన్‌ఆర్‌ఐలతో ప్రభాకర్ చౌదరి ఆత్మీయ సమావేశం



**లండన్:** యుకె ఎన్‌అర్‌ఐ టిడిపి ప్రతినిధులు అనంతపురం మాజీ శాసనసభ్యుడు, టిడిపి సీనియర్ నేత వైకుంఠం ప్రభాకర్ లండన్ సమీపంలోని సూటాన్‌లో అత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మీ వంతు కృషిచయాలని ప్రభాకర్ చౌదరి కోరారు. జగన్ విధ్వంసక పాలన కారణంగా అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫ్యాక్షన్ రహిత రాయలసీమకోసం తాను ఎప్పటినుంచో నిర్మాణాత్మకంగా కృషిచేస్తున్నట్లు చెప్పారు. తటస్థఓటర్లను ఆకర్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఎన్‌ఆర్‌ఐ టిడిపి సభ్యులు అడిగిన పలు సందేహాలకు అయన సమాధానాలిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఎన్‌అర్‌ఐ లు నిర్వహించాల్సిన పాత్రపై ఈ సందర్భంగా చర్చించారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ బలోపేతానికి తమవంతు కృషిచేస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి జయకుమార్, పర్చూరి శ్రీకిరణ్, అమ్మినేని భాస్కర్, నవీన్ జలగడుగు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా సమావేశాలు

చైతన్యరథం

కమీషన్ల కోసం

# పోలవరాన్ని చంపేసిన జగన్‌రెడ్డి

- నాడు అధికారం కోసం బాబాయ్‌ని... నేడు కమీషన్ల కోసం పోలవరాన్ని చంపేశాడు
- పట్టుదల, కసి ఉండబట్టే టీడీపీ 72 శాతం పనులు చేపట్టింది
- నాలుగేళ్లలో 30 శాతం పనులు చేపట్టలేక చేతులెత్తేసిన వైసీపీ ప్రభుత్వం
- డయాఫ్రమ్ వాల్, స్పిల్‌వే, కాపర్ డ్యామ్ దెబ్బతినడానికి జగన్ ప్రభుత్వమే కారణమన్న కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్యలకు జగన్ ఏం సమాధానం చెబుతాడు?
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

అమరావతి (చైతన్యరథం):విశ్వసనీయత, మాటమీద నిలబడటంలో తమను మించినవారు లేరని చెప్పే ముఖ్యమంత్రి, మంత్రులు పోలవరం నిర్మాణంపై ఏఏ సందర్భాల్లో ఎలా మాట్లాడి కప్ప దాటు వైఖరితో వ్యవహరించారో ప్రజలంతా తెలుసుకోవాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. తన అవినీతి, కమీషన్ల కక్కుర్తితో జాతీయ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రశ్నార్థకంగా మార్చిన జగన్‌ను ఏమనాలో, ఈ ప్రభుత్వాన్ని ఏంచేయాలో ప్రజలే ఆలోచన చేయాలన్నారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాడు అధికారం కోసం బాబాయ్‌ని చంపిన జగన్.. నేడు కమీషన్ల కోసం పోలవరాన్ని చంపేశాడని ధ్వజమెత్తారు. జగన్మోహన్‌రెడ్డికి తెలిసింది ఒక్కటేనని, తనకు నచ్చనిది ఏదైనా, ఎవరైనా చంపేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. అధికారంలోకి రావడానికి బాబాయ్ చావును అడ్డుపెట్టుకున్న జగన్... ముఖ్యమంత్రి అయ్యాక తనను ప్రశ్నించిన దళితుల్ని, బడుగు బలహీన వర్గాల్ని చంపేస్తున్నాడని, ఆకోవలోనే ఏకంగా పోలవరాన్నే చంపేశారని నరేంద్ర వ్యాఖ్యానించారు. నరంలేని నాలుకతో నోటికొచ్చినట్టు మాట్లాడే జగన్మోహన్‌రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక పోలవరం నిర్మాణంపై ఎన్ని తేదీలు మార్చాడో అందరం చూశామన్నారు. ప్రజల్ని మాయమాటలతో నమ్మించడం, వారిలో విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రశ్నించే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం, దుర్భాషలాడటం తప్ప, జగన్‌కు, అతని ప్రభుత్వానికి ఏమీచేతకాదని తేలిపోయింద న్నారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తియిన ప్రాజెక్టును జగన్ పూర్తిచేయలేకపోయారన్నారు. చంద్రబాబు 45మీటర్ల ఎత్తులో పోలవరం నిర్మించాలంటే జగన్ 41 మీటర్లకు పరిమితం చేశాడని, చంద్రబాబు పోలవరం నిర్వాసితుల కోసం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, రీహాబిలిటేషన్ కింద రూ.4,800వేల కోట్లు



ఖర్చుపెడితే, వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఒక్కరూపాయి ఖర్చుపెట్ట లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో నిర్వాసితులు చెట్లు, కొండలు పట్టుకొని ప్రాణాలు కాపాడుకునే దుస్థితికి వచ్చారని, పోలవరం నిర్మాణాన్ని పూర్తిచేయాలన్న పట్టుదల, కసి ఉండబట్టే అనాడు చంద్రబాబునాయుడు తెలంగాణలోని ఏడు ముంపు మండలాలను ఏపీలో కలిపే వరకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనని పట్టుబట్టి సాధించారని అన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్ రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఒక్కరోజైనా కేంద్రంపై ఒత్తిడితెచ్చారా? అని నరేంద్ర ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి, అతని ప్రభుత్వం పోలవరం నిర్మాణంపై పలికిన ప్రగల్భాలు అన్నీ ఉత్తుత్తివేనని తేల్చిన కేంద్ర ప్రభుత్వం... 2025 నాటికి కూడా పోలవరం పూర్తికాదని పార్లమెంట్ సాక్షిగా చెప్పడం జగన్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### కమీషన్ల కోసం ప్రాజెక్టును గోదాట్లో ముంచిన ఘనుడు జగన్

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను జగన్మోహన్‌రెడ్డి ఏవిధంగా సర్వనాశనం చేశాడో ప్రజలందరూ గ్రహించాలి. అధికారంలోకి వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడి, పోలవరం పనుల్ని తన అస్మదీయులకు కట్టబెట్టాలని ప్రయత్నించాడు. పట్టిసీమ నిర్మాణంలో మెగా కంపెనీ అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన జగన్... ముఖ్యమంత్రి అయ్యాక రివర్స్ టెండరింగ్‌తో అదే మెగా కంపెనీకి పోలవరం నిర్మాణ పనులు కట్టబెట్టడం ఎందు కోసమో చెప్పాలన్నారు.

ప్రాజెక్ట్ పనులతో పాటు, హైడల్ ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలు కూడా ఆకంపెనీకే అప్పగించాడు. ఇదంతా ముమ్మా టికీ కమీషన్ల కోసమేని గట్టిగా చెప్పగలం. కాదని చెప్పగల ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉందా? చంద్రబాబుహాయాంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు 72శాతం పూర్తయితే, 4ఏళ్ల 3నెలల జగన్మోహన్ రెడ్డి పాలనలో చచ్చీచెడి కేవలం 7శాతం మాత్రమే పనులు జరిగాయి. ఆ పనుల్లోకూడా నాణ్యత లేకపోవడంతో ప్రాజెక్ట్‌లోని పలుప్రధాన నిర్మాణాలు దెబ్బతిన్నాయి. 45మీటర్ల ఎత్తులో నిర్మించాల్సిన ప్రాజెక్ట్‌ని 41.15 మీటర్లకు నియంత్రించడానికి జగన్ ఎందుకు ఒప్పుకున్నాడు? తెలంగాణలోని తనఆస్తులు కాపాడుకోవడానికి, ఆరాష్ట్ర ప్రభుత్వంతో తనకున్న సన్నిహిత సంబంధాలతోనే జగన్, పోలవరం నిర్మాణాన్ని కుదించడానికి ఇష్టపడ్డాడు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు పదేపదే పోలవరం నిర్మాణాన్ని చంద్రబాబు ఎందుకు కేంద్రానికి అప్పగించకుండా తానేచేస్తున్నాడు అని ప్రశ్నించిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ఆపని ఎందుకు చేయలేదు? జాతీయప్రాజెక్ట్‌ను కేంద్రప్రభుత్వమే నిర్మించాలని ఎందుకు డిమాండ్ చేయలేకపోయాడు? కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తే, తనకు రావాల్సిన సొమ్మురాదనే జగన్ వెనక్కుతగ్గాడు అని ధూళిపాళ్ళ స్పష్టం చేశారు.

### కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతావు జగన్ ?

జగన్మోహన్‌రెడ్డి హాయాంలో పోలవరం ప్రాజెక్ట్‌లోని కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్ ఎందుకు దెబ్బతిన్నాయి? నాసిరకం పనులు చేసి, ప్రాజెక్ట్ నిర్మాణంపై దృష్టి పెట్టకుండా వరదలకు వదిలేయడం వల్లే డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్, స్పిల్‌వే లాంటివి దెబ్బతిన్నాయి. ఈ మాట మేం చెప్పడం కాదు.. స్వయంగా కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అంతర్భాగాలైన వివిధ నిర్మాణాలు దెబ్బతింటే, జగన్మోహన్‌రెడ్డి, అతని ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవడం లేదు? అని నరేంద్ర కుమార్ ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకమేనని కేంద్ర ప్రభుత్వం ఐఐటీ నిపుణులతో వేసిన కమిటీ తేల్చింది. నిర్మాణ పనులు చేస్తున్న ఏజెన్సీలు మార్చడం మొదలుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన లేకుండా పనులు చేయడం సహా మొత్తం 13 కారణాల్ని కమిటీ బయటపెట్టింది. ఆ కమిటీ నివేదికపై ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు ఏంసమాధానం చెబుతారు? అని ధూళిపాళ్ళ నరేంద్ర నిలదీశారు.

### గైడ్‌బండ్ కుంగుబాటుకు జగన్ ఏం సమాధానం చెబుతారు?

టీడీపీ ప్రభుత్వం పోలవరం నిర్మాణ వ్యయం అంచనా రూ.55,548 కోట్లుగా తేల్చి, కేంద్రానికి అంచనా వివరాలు పంపితే, దానిపై ఆనాడు జగన్మోహన్‌రెడ్డి నానా రభస చేశాడు. కేవలం అధికారం దక్కించుకోవడానికే జగన్మోహన్‌రెడ్డి అడ్డగోలు విమర్శలు చేశాడని అంచనా వ్యయం ఆమోదించి, పార్లమెంట్లోనే పోలవరం నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదని కేంద్ర ప్రభుత్వమే తేల్చింది. నిర్మాణ ఏజెన్సీలు మార్చవద్దని, అర్థాంతరంగా ఏజెన్సీలు మారిస్తే ప్రాజెక్ట్ నిర్మాణమే ప్రశ్నార్థకమవుతుందన్న కేంద్రప్రభుత్వ వాదనను జగన్ పెడచెవిన పెట్టింది కూడా కమీషన్ల కోసమేనని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. గైడ్‌బండ్ కుంగుబాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చెప్పిన దానిపై జగన్మోహన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు.

# పవన్ కల్యాణ్‌పై కేసులు పెట్టటం జగన్ అరాచకాలకు పరాకాష్ట

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

అమరావతి (చైతన్యరథం): వాలంటీర్స్‌ని అవమానించారని జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రభుత్వం కేసు నమోదు చేయడం కక్షసాధింపు చర్యలకు పరాకాష్ట అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుకను ఈ ప్రభుత్వం నొక్కుతుండటం చాలా దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ చర్యలను ప్రశ్నించే హక్కు పవన్ కల్యాణ్‌కు ఉందని, ఆయనపై కేసు ప్రభుత్వ దుందుడుకు చర్యేనన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి అవసరమైన డేటాను సేకరిస్తున్నారు... ఆ డేటా ఎవరికి పంపుతున్నారు? ఎక్కడ నిక్షిప్తం చేస్తున్నారు? అని పవన్ కల్యాణ్ అడగడం తప్పా? అని రామయ్య ప్రశ్నించారు. వైసీపీ బూతుల మంత్రి కొడాలి నాని, అవగాహనలేని మంత్రి జోగి రమేష్,



మహిళా మంత్రి రోజా చంద్రబాబుపై అనేకసార్లు అవమానకరంగా మాట్లాడితే వారిపై డీఫేమేషన్ కేసు ఎందుకు పెట్టలేదు? అని రామయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ సంబంధాలు, కులాంతర వివాహాలు, ఆస్తిపాస్తుల వివరాలు లాంటి అనవసరమైన డేటా, సేకరించమని వాలంటీర్లకు అజయ్ జైన్ నిర్దేశించారా? వాలంటీర్ల వ్యవస్థను రిక్రూట్ చేసింది అజయ్ జైనే కదా! మరి వైసీపీ కార్యకర్తలని తెలుసుకుని ఆయన నియమించారా? రామయ్య నిలదీశారు. విలువైన ప్రజల వ్యక్తిగత సమాచారం.. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళి దుర్వినియోగానికి గురైతే అజయ్ జైన్ ఎందుకు మౌనంగా వున్నారు? అసలు ఐఏఎస్ అజయ్ జైన్ ప్రజాస్వామ్యబద్ధులా? లేక వైసీపీబద్దులో అర్థం కావటంలేదన్నారు. పవన్ కల్యాణ్ ను ప్రాసిక్యూట్ చేయమని ఐఏఎస్ ఆఫీసర్ అజయ్ జైన్ కోరడంలో అర్థం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అనేకమంది అమ్మాయిలు, మహిళలు మిస్ అవుతున్నా వదిలేయాలా? పట్టించుకోకూడదా? వాలంటీర్స్ కార్యకర్తలందరూ మావారే అని స్వయంగా వైసీపీ నాయకులే ప్రకటిస్తున్నారు. ఇంతకన్నా నిదర్శనం ఏంకావాలి? వాలంటీర్స్‌ని అపాయింట్ చేసుకున్నది వైసీపీ ప్రభుత్వంకాదా? ఎవరెవరికి ఎంత జీతం? ఎవరికి ఎంత ఆస్తి ఉంది? ఎవరెవరికి అక్రమ సంబంధాలున్నాయి? ఇదా వాలంటీర్లు సేకరించాల్సింది అంటూ రామయ్య ధ్వజమెత్తారు.

## ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నారన్న కక్ష్యతోనే రామోజీరావుపై కక్ష్యసాధింపు


**- కిమిడి కళా వెంకట్రావు**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నారన్న కక్ష్యతోనే ప్రముఖ వ్యాపారవేత్త రామోజీరావుపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని టీడీపీ మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు అగ్రహం వ్యక్తం చపేశారు. అన్ని రకాల చట్టాలు, నియమ నిభంధనలు పాటిస్తూ 60 ఏళ్ల నుంచి క్రమ-శిక్షణతో నడుస్తున్న మార్గదర్శిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. అక్రమ కేసులతో మార్గదర్శి చందాదారుల విశ్వాసం దెబ్బతీయాలనుకోవటం సిగ్గుచేటున్నారు. మార్గదర్శి విజయవాడ బ్రాంచ్ మేనేజర్ శ్రీవివాస్ ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేసి పోలీసులు అదుపులోకి తీసుకోవటం దుర్మార్గమన్నారు. విజయవాడ కమిషనర్ క్రాంతి రాణా మొన్న మార్గదర్శిపై చెప్పేనవన్నీ అబద్దాలేనని, మార్గదర్శిపై జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన కేసులు కోర్టుల్లో వీగిపోక తప్పదన్నారు.

## ఏపీలో ఓట్ల గల్లంతుపై సీఈసీ సీరియస్

**- వెలగపూడి రామకృష్ణబాబు ఫిర్యాదుపై స్పందన -**





అమరావతి /విశాఖ (చైతన్యరథం) : ఏపీలో ఓట్ల గల్లంతుపై కేంద్ర ఎన్నికల కమిషన్ సీరియస్ అయ్యింది. ఓట్ల గల్లంతుపై ఇటీవల సీఈసీకి టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఫిర్యాదు చేశారు. వెలగపూడి ఫిర్యాదుపై పూర్తిస్థాయి దర్యాప్తు జరుపుతామని సీఈసీ హామీ ఇచ్చింది. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు తీసేశారని ఫిర్యాదులో వెలగపూడి రామకృష్ణ పేర్కొన్నారు. విశాఖ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి, బీఎల్ఓల పైన వెలగపూడి ఫిర్యాదు చేశారు. బూతు లెవెల్ అధికారులు పూర్తిగా అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా పని చేస్తున్నారని ఆరోపించారు. 2019 నుంచి విశాఖ తూర్పు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు తీసేశారని వెల్లడించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని వెలగపూడి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్.ఆర్.ఐ ఎంపవర్‌మెంట్ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**ఎడ్యుకేషన్, కెరీర్, డెస్టినేషన్ ఈ మూడు యువత జీవితంలో అత్యంత కీలకం : పరుచూరి అశోక్ బాబు**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ ఎన్.ఆర్.ఐ ఎంపవర్ మెంట్ కేంద్రంలో శిక్షణ పూర్తిచేసుకున్న 40మంది విద్యా ర్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు యువతను ఉద్దేశించి స్ఫూర్తిదాయక సందేశమిచ్చారు. ఎడ్యుకేషన్, కెరీర్, డెస్టినేషన్ ఈ మూడు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతోకీలకమని, అవే మన జీవితాన్ని ఎటుచేర్చాలో నిర్ణయిస్తాయన్నారు. విద్యాభ్యాసానంతరం ప్రతిఒక్కరూ వేసే తొలి అడుగు, వారిని జీవితంలో 100మెట్లు పైకిచేర్చేదిగా ఉండాలన్నారు. ఎటువంటి దురలవాట్లు, వ్యసనాల బారినపడకుండా, మంచి నడవడికతో యువతవారి లక్ష్యసాధనకోసం నిరంతరం శ్రమించాలన్నారు. దేశంలో ఏ రాజకీయపార్టీ చేయనివిధంగా ఒక్కతెలుగుదేశం మాత్రమే, యువతభవితకోసం ప్రత్యేకశిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, జాతీయ అంతర్జాతీయ కంపెనీల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి యువతజీవితాల్లో



కొత్తవెలుగులు నింపి, వారిని ఉన్నతస్థానాల్లో ఉంచడానికే టీడీపీ ఎన్.ఆర్.ఐ విభాగం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్, భాస్కర్ రావు, ఎంపవర్ మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ యామినీ పెండ్యాల, హెచ్.ఆర్.మేనేజర్ హిమజవేమూరి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నేతన్నలపై జగన్‌రెడ్డి నీతిలేని రాజకీయం

★పథకాలు, సబ్సిడీలు ఎత్తేసి.. పెన్షన్, రేషన్ అనడం సిగ్గుచేటు ★ ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**అమరావతి (చైతన్యరథం):** కాళ్లూ చేతులూ నరికేసి.. బటన్ నొక్కి డబ్బులేస్తా.. ప్రశాంతంగా బ్రతికేయ్ అన్నట్లుంది నేతన్నల విషయంలో జగన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరి అని ప్రభుత్వంపై టీడీపీ ఎమ్మె ల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. సబ్సిడీలు, స్వయం ఉపాధి రుణాలు, ప్రోత్సాహకాలు రద్దు చేసి బటన్ నొక్కి జీవితాలు మార్చేస్తున్నా అనడం సిగ్గుచేటు అని నేతన్నలపై జగన్ రెడ్డి నీతిలేని రాజకీయం చేస్తున్నారని అనురాధ ధ్వజమెత్తారు. శుక్రవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. నేతన్న నేస్తం పథకం కింద.. గతేడాది 81 వేల మందిని అర్హులుగా పేర్కొని, ఇప్పుడు 80 వేల మంది మాత్రమే అర్హులు అనడం ద్వారా.. ఏడాదిలో వెయ్యి మగ్గాలు ఏమైనట్లు? మగ్గాలు తగ్గాయా? లేక.. మగ్గంపై పని చేసే వారు తగ్గారో సమాధానం చెప్పాలన్నారు. అందరికీ అందే పథకాలనే చేనేత లకూ ఇస్తూ..అదే మహాద్భుతం అనేలా జగన్ మాట్లా డుతున్నారని అన్నారు. నాలుగేళ్ల పాలనలో వంద మందికిపైగా చేనేత కార్మికులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారని, జగన్‌రెడ్డి ముఠా పదుల సంఖ్యలో చేనేత కార్మికుల్ని కిరాతకంగా చంపేస్తే ఏ రోజు కూడా నోరెత్తలేదన్నారు. తాజాగా ధర్మవరానికి చెందిన శశి అనే చేనేతకారుడ్ని జగన్‌రెడ్డి రౌడీమూక విజయవాడలో బట్టలు విప్పి కొడితే ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చేనేత కార్మికుల్ని చిన్నచూపుచూస్తున్న జగన్‌రెడ్డి... చేనేతల్ని ఉద్ధరించేశానని చెప్పుకునేందుకు సిగ్గుపడాలన్నారు. అందరికీ ఇచ్చే పథకాలే చేనేతలకు అందిస్తున్న ప్రభుత్వం.. ప్రత్యేకంగా చేనేత కార్మికుల కోసం అమలు చేస్తున్నట్లు కలరింగ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు.

### చేనేతలకు రూ.5 లక్షల చంద్రన్న బీమా సదుపాయం కల్పించిన ఘనత టీడీపీదే

టీడీపీ హయాంలో నేతన్నల సంక్షేమం కోసం ఏటా రూ.250 కోట్ల బడ్జెట్ కేటాయించామని, రూ.110 కోట్ల రుణాలు మాఫీ చేయడం జరిగిందని పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు. 90,765 కార్మికులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్న ఆమె.... కార్పొరేషన్ల ద్వారా రూ.2 లక్షల వరకు సబ్సిడీ రుణాలిచ్చామని పేర్కొన్నారు. నూలు, రంగులపై 40 శాతం సబ్సిడీ ఇచ్చామని, మరమగ్గాలు ఏర్పాటు చేసుకునే కార్మికులకు 50శాతం వరకు రాయితీలు అందించా మన్నారు. 1.11లక్షల మందికి రూ.2000 చొప్పున పెన్షన్ అందించి త్రిఫ్ట్ అమలు చేశామన్నారు.

ఆప్కో ద్వారా వస్త్రాలు కొనుగోలు చేసి అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పించామని, ఆదరణ ద్వారా 60 వేల మందికి పనిముట్లు అందించామన్నారు. 70 వేల మగ్గాలకు మోటార్లు ఏర్పాటు చేయడంతో పాటు... 70వేల మగ్గాలకు జకార్డ్ లిఫ్టింగ్ సదుపాయం కల్పించాం. చేనేత వస్త్రాలపై 5% పన్ను రద్దు చేశామని, రూ.300 కోట్లతో వెంకటగిరిలో సిల్క్ పరిశ్రమ ఏర్పాటు చేశామని అనురాధ స్పష్టం చేశారు. సొంత మగ్గం ఏర్పాటు చేసుకునే వారికి రూ.2 లక్షల రుణంలు అందించడంతో పాటు... మగ్గం ఆధునికీకరణకు సహకరించామన్నారు. మరణించిన చేనేతలకు రూ.5 లక్షల చంద్రన్న బీమా సదుపాయం కల్పించామని, మల్బరీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించామన్నారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ పథకాలు, సబ్సిడీలు ఎత్తేసి బటన్ నొక్కుతున్నా, మీ బతుకులు మార్చేస్తున్నా అంటూ సిగ్గులేకుండా చెప్పుకుంటున్నారని అనురాధ మండిపడ్డారు.

## సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఇసుక తవ్వకాలు ఆగడం లేదు

- ప్రజా భక్షకులుగా తయారైన వైసీపీ ఎమ్మెల్యేలు

- మాజీ మంత్రి ఆలపాటి రాజా



**తెనాలి (చైతన్యరథం):** ఇసుక తవ్వకాలు ఆపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కునే పరిస్థితిలో లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నా రు. తెనాలి సబ్ కలెక్టర్‌ను ఆలపాటి రాజా కలిసి అక్రమ ఇసుక తవ్వకాలపై ఫిర్యాదు చేశారు. కొల్లిపర మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇసుక తవ్వకాల వల్ల రైతుల భూములు కోతలకు గురువుతున్నాయని, రైతులు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వం ఇసుక తవ్వకాలు ఆపడం లేదన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా విలయ తాండవం చేస్తుందని, ఇసుక అక్రమ రవాణా ఆపాలని చెప్పినా ఎక్కడా ఆపిన దాఖలాలు లేవన్నారు. ఎక్కడ చూసినా ఇసుక తవ్వకాలు యధేచ్ఛగా తొవ్వేతూనే ఉన్నారు. ఎమ్మెల్యేలు ప్రజా భక్షకులుగా తయారు అయ్యారని ఆలపాటి ధ్వజమెత్తారు.

## డేటా చౌర్యంలో సీఎం జగన్‌పై కేసు పెట్టాలి : మన్నవమోహనకృష్ణ

- డేటా చౌర్యం జరగలేదని ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి




**గుంటూరు (చైతన్యరథం):** ప్రజల్ని మాయ మాటలతో నమ్మించడం, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రశ్నించే ప్రతి పక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం, దుర్భాషలాడటం జగన్‌కు అతని ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహన కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల వ్యక్తిగత వివరాలు... కుటుంబ వ్యవహారాలపై ప్రభుత్వం.. సమాచా రం సేకరించడమే పెద్ద తప్పు... పైగా దాన్ని దుర్వినియోగం చేయడం నీచాతినీచం. కేసు పెట్టాల్సి వస్తే ప్రభుత్వ వ్యవస్థలను దుర్విని యోగం చేస్తున్న సీఎం జగన్‌పై ముందు కేసు పెట్టి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ వ్యవస్థ సేకరించిన డేటా ఎక్కడికో వెళ్తోందో చెప్పాలన్న ఆయన... హైదరాబాద్ లోని నానకరామ్‌గూడకు ఈ డేటా సమాచా రం ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. నిజంగా సీఎంకు చిత్తశుద్ధి ఉంటే డేటా చౌర్యం జరగడంలేదని శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ప్రజల డేటా పొరుగు రాష్ట్రాలకు తరలింపు వ్యవహారం బయటకు రాకుండా ఉండేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే వెంకటగిరి సభలో మరోసారి సీఎం జగన్... టీడీపీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగేళ్లగా ప్రజ ల్ని మభ్య పెడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న జగన్‌కు టీడీపీని విమర్శించే అర్హత లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని మోహనకృష్ణ ధ్వజమెత్తారు.

# మాచవరంలో టీడీపీ సర్వ సభ్య సమావేశం

- కార్యక్రమంలో పాల్గొన్న గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం): మాచవరం గ్రామంలోని మునుసుబు గారి కళ్యాణ మండపం నందు "మాచవరం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం"లో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగస్టు నెలలో గురజాల నియోజవర్గంలో జరగబోయే నారా లోకేష్ "యువగళం పాదయాత్ర"కు అందరూ సిద్ధమవ్వాలని యువగళం పాదయాత్రను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని టీడీపీ నాయకులను కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. బి.ఎల్.ఏ లకు ఓటర్ వెరిఫికేషన్, కొత్త ఓట్లను చేర్చడం, చనిపోయిన వారి ఓట్లను తొలగించడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. వాలంటీర్స్ ఎలక్షన్ విధుల్లో పాల్గొనకుండా చూడాలని బూత్ లెవల్ ఏజెంట్లకు సూచించారు. అలా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, వారికి చట్టబద్ధమైన కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్క బి.ఎల్.ఏ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. మనం అభివృద్ధి చేస్తే, వైసిపి వాళ్లు అరాచకం చేశారు. పిన్నెల్లిలో మనం 25 సంవత్సరాలలో అభివృద్ధి చేస్తే, వైసిపి వాళ్లు అరాచకం చేశారు. 1994 నుండి అరుసార్లు పోటీ చేశాను. ఇది పల్నాటి ప్రజలు నాకు ఇచ్చిన గౌరవమని, గెలిచినా, ఓడినా నేను ప్రజల పక్షానే ఉంటానన్నారు. టీడీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, కాపు నాయకులు,కార్యకర్తలు 11 మందిని అతి కిరాతకంగా చంపారని, 8 మంది పిల్లలు వైసీపీ వాళ్ళ అక్రమ కార్యకలాపాల్లో పడి చనిపోయారన్నారు. పల్నాడు ప్రజల పట్ల నీతి లేకుండా కేవలం డబ్బు కోసం మాత్రమే కాసు మహేష్ రెడ్డి పల్నాడు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాడని ఆయన ఆరోపించారు. 2013లో గురజాల నియోజకవర్గం నుండి నారా చంద్రబాబు నాయుడు "ఆత్మగౌరవయాత్ర"ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పొందుగులలో లక్ష మందితో స్వాగతం పలికాము, దాచేపల్లిలో 50 వేల మందితో పిడుగురాళ్లలో 50 వేల మందితో కార్యక్రమాన్ని విజయవంతం చేసి 2014లో అధికారంలోకి రావడానికి గురజాలలో జరిగిన "ఆత్మగౌరవ యాత్ర" కూడా ఒక కారణమని చంద్రబాబు అనేకసార్లు చెప్పారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చారిత్రాత్మకమైనది. లక్షలాది మంది దీవెనలు అందుకుంటు న్నారన్నారు. మూడు తరాలతోని కలిసి పనిచేసే అవకాశం నాకు వచ్చిందని యరపతినేని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి మాచవరం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మెట్ట పంటలను పండిస్తున్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం : వర్మ



పిఠాపురం (చైతన్యరథం): గ్రామాల్లో మెట్ట పంటలు పండిస్తున్న రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం గెస్ట్ హౌస్ నందు మాజీ ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన జరిగినది. వర్మ మాట్లాడుతూ.. గ్రామంలో గల సమస్యలు పై చర్చించడం జరిగినది. గ్రామంలో మెట్ట పంటలు పండిస్తున్న రైతులన్నీ ఉల్లి, మిర్చి, నూలు, దొండపాదులు పోయిన కాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కనీసం నష్ట పరిహారం అంచనాకు కూడా అధికారులు రాలేదని అన్నారు. గతంలో ఆరితేరి పంటల రైతులు కోసం తెలుగుదేశం పార్టీ పోరాడిందని అన్నారు. అయిన కాని నేటి వరకూ నష్ట పరిహారం కలిపించలేదు. టీడీపీ హయాంలో ఉల్లి తోటలు నష్టపోతే రెండు రోజుల్లో నష్ట పరిహారం కల్పించామని ఆయన అన్నారు. కనీసం మిరప తోటలు ఎందుకు ఎండిపోతున్నాయని పరిశోదకుడుని పంపడం కాని, ఏ మందులు వాడితే తగ్గుతాయో అని అవగాహన సదస్సు కాని పెట్టాల్సిన భాద్యత లేకుండా అధికారులకు లేదా అని ప్రశ్నించారు. గడప గడపకు వస్తున్నా ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, వినకుండా బొందోబస్తూతో తిరుగుతున్నారని విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని, నియోజకవర్గం మొత్తం మీద గ్రామాల్లో చెరువులో తాడిచెట్టంతా లోతులో తవ్వి అక్రమంగా మటిన్ని ఎక్కడికి తరలిస్తున్నారో చెప్పాలన్నారు. రైతులు రోడ్డున పడే పరిస్థితి వైసీపీ ప్రభుత్వం కల్పించిందని, గ్రామం నుండి పేదలు రోడ్డుపై ధర్నాలు చేస్తే కాని డబ్బులు తిరిగి ఇచ్చింది లేదని విమర్శిచారు. ఈ కార్యక్రమంలో తూము బాబు, ఉలవకాయల దేవేంద్రుడు, మడికి ప్రసాద్, పెనుగొండ లక్ష్మిపతి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, మాడేం సతీష్, గొల్లపల్లి, భాస్కర్, ఉమ్మిది గోపాలకృష్ణ, వెలుగుల అయ్యరావు, సిద్దంతాపు ధర్మ, కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు 'గద్దె' ఆర్థిక సాయం



విజయవాడ తూర్పు (చైతన్యరథం): తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన వారికి గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో ఆర్థిక సాయాన్ని చేశారు. పకీరుగూడెంకు చెందిన ఓడుగు జయరాజు 2022లో అనారోగ్యంతో మృతి చెందగా, 2023 జూన్‌లో ఆయన భార్య ఓడుగు శాంతమేరి క్యాన్సర్‌తో మృతి చెందడం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఓడుగు హితేష్ ఎం.బి.ఏ చదువుతుండగా మరో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధులుగా మారిన విషయాన్ని స్థానిక డివిజన్ పార్టీ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్, డివిజన్ తెదేపా నాయకులు గద్దె రామ్మోహన్‌కు తెయజేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆయన స్థానికుల సూచనల మేరుకు ఇద్దరు ఆడపిల్లలకు భరోసా కల్పించేందుకు వడుగు సాగరిక, ఓడుగు పల్లవిల పేరు మీద బ్యాంక్లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసే నిమిత్తం గద్దె రామమోహన్ సొంత నిధులతో రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దున్నా ఏసురత్నం, పరిశపోగు విజయ్, నామాల జ్యోతికుమారి, ధూపాటి శాంతకుమారి, ఇస్రాయిల్, వల్లభదాసు సాయిమ్మ, శౌరి, తూతంకి శ్యామ్, కె. కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి



పాణ్యం (చైతన్యరథం): పిన్నాపురం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణం టెన్నెల్‌లో పని చేస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికీ చెందిన దినసరి కూలీలపై మట్టి పేళ్ళలు పడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకొని టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి, క్షతగాత్రులను పరామర్శిం చారు. ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రీన్ కో సంస్థ యాజమాన్యం మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాం డ్ చేసారు. కార్మికుల భద్రత కోసం పలు చర్యలు తీసుకో వాలని, కార్మికులకు ఇన్సూరెన్స్ భీమ సదుపాయం గ్రీన్ కో సంస్థ వాళ్ళు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలియని అసమర్థ మంత్రులు

- జగన్ పాలనలో చిలకలూరిపేట, వినుకొండలో అరకొరగా నీటి సరఫరా
- సాతులూరులో మంచినీటి చెరువు పనులపై రజనికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్



**చిలకలూరిపేట (చైతన్యరథం):** జగన్ మంత్రివర్గంలో ప్రజల కష్టాలు తెలియని అసమర్థ మంత్రులు ఉన్నారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. నాగార్జునసాగర్ డ్యాంలో సమృద్ధిగా జలాలు ఉన్నా 45 రోజులుగా చిలకలూరిపేట, వినుకొండ ప్రజలు తాగునీటికి నోచుకోలేని పరిస్థితి తీసుకొచ్చారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాదెండ్ల మండలం సాతులూరు చెరువు వద్ద టీడీపీ నేతలు కొల్లు రవీంద్ర, బుద్దా వెంకన్నతో కలిసి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. సాతులూరుకు సురక్షిత మంచి నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.4 కోట్లతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ... ఊటచెరువును మంచినీటి చెరువుగా అభివృద్ధి చేసి శుద్ధ జలాలు అందించాలనే సంకల్పంతో అప్పటి ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడితో మాట్లాడి రూ.4 కోట్లు మంజూరు చేయించినట్లు ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుద్ధి చేయని నీరు తాగి మోకాళ్ల నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్నట్లు సాతులూరు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేయడంతో వారి కోరిక మేరకు సురక్షిత మంచినీటి చెరువు నిర్మాణానికి చర్యలు చేపట్టామని ప్రత్తిపాటి తెలిపారు. 20 ఎకరాల్లో చదును చేసి చెరువు పనులు, జడ్పీ పాఠశాల వద్ద ఓవర్‌హెడ్ ట్యాంక్, తుర్లపాడు మేజర్ నుంచి సాగర్ జలాల తరలింపు కోసం పైప్‌లైన్ పనులను కూడా ప్రారంభించమన్నారు. 9 వేల జనాభాకు సురక్షిత మంచినీటిని సరఫరా చేసే పథకాన్ని కూడా మంత్రి రజిని మూలన పడేశారని.. దుర్మార్గంగా టెండర్లు కూడా రద్దు చేశారని మండిపడ్డారు. 4.3 ఏళ్లుగా సురక్షిత మంచినీటి చెరువు పనులను ఎందుకు పూర్తిచేయలేదో అసమర్థ మంత్రి రజిని చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

## న్యాయమెప్పుడు జగన్ రెడ్డీ..?

- మనిషి మృగంలా మారితే ఎలా ఉంటుందో.. రేపల్లె ఘటనే నిదర్శనం
- అమర్నాథ్ గౌడ్‌కు న్యాయం చేయాలంటూ వర్ల కుమార్ రాజా రచ్చబండ



**పామర్రు (చైతన్యరథం) :** ఆడబిడ్డని వేధిస్తే మానవత్వం కలిగిన ఎవరైనా ప్రశ్నిస్తారు. అవసరమైతే నాలుగు తగిలిస్తారు. కానీ ఏపీలో మాత్రం తోబుట్టువుని వేధించిన వారిపై కుటుంబ సభ్యులకు ఫిర్యాదు చేసినందుకు కాల్చేసే దుర్మార్గుల్ని జగన్ రెడ్డి పెంచి పోషించడం సిగ్గుచేటు అని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. రేపల్లెలో వైసీపీ నాయకుల చేతిలో హత్యకు గురైన అమర్నాథ్ గౌడ్‌కు న్యాయమెప్పుడు అనే నినాదంతో పామర్రు నియోజకవర్గ పమిడిముక్కల మండలం వీరంకి గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. ఫిర్యాదు చేశారనే కక్షతో ట్యూషన్ నుండి వస్తున్న చిన్న పిల్లోడిపై దారికాచి రాడ్లు, కర్రలతో దాడి చేశారు. కాళ్లూ చేతులు కట్టేసి పెట్రోల్ పోసి కాల్చి చంపేశారు. ఒక పసి పిల్లోడని కూడా చూడకుండా పెట్రోల్ పోసి తగులబెట్టి చంపారంటే రాష్ట్రంలో ఏం జరుగుతోందో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి పరుశురాం, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరంకి కిషోర్ కాసాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు జీతాలు చెల్లించే ప్రభుత్వం ..

## పారిశుద్ధ్యకార్మికులకు చెల్లించలేరా?


- ఆకలితో అల్లాడుతున్న కుటుంబాలను ఆదుకోండి : సప్తగిరి ప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం):** జిల్లాలో దాదాపు 697 గ్రామపంచాయతీలలో 1890 మంది హరిత రాయబారులు, పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్న వీరికి ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, ఆకలితో అల్లాడుతున్న కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించిన దాదాపు 6 నెలలు గడిచిందని, జీతాలు లేక కుటుంబాలు పస్తులు ఉంటున్నాయన్నారు. గ్రామాలను శుభ్రపరిచే కార్మికుల కుటుంబాలకు జీతాలు చెల్లించలేని ప్రభుత్వం... వాలంటీర్లకు మాత్రం నెలనెలా జీతాలు చెల్లిస్తోందన్నారు. ఎన్నిసార్లు ఆందోళన చేసిన, ఎన్ని దండాలు పెట్టినా, దస్కాలు ఇచ్చినా కనీసం కనికరించే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వాని లేదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కోరుతూ అధికారులకు సప్తగిరి ప్రసాద్ వినతిపత్రం అందజేశారు.

## వాలంటీర్లపై ఎందుకింత ఆవాజ్యప్రేమ జగన్‌రెడ్డీ..?

**అమరావతి (చైతన్యరథం):** వాలంటీర్లపై ముఖ్యమంత్రి జగన్‌కి ఎందుకింత అవాజ్యప్రేమ? వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు అయితే వారిని ఏ పద్ధతిన నియమించుకున్నారు? ముఖ్యమంత్రి చెప్పినట్లు వారు స్వచ్ఛంద సేవకులు అయితే ప్రభుత్వ సొమ్ము వేతనాలుగా ఎందుకిస్తున్నారు? అసలు వాలంటీర్లకు ఏ హక్కు ఉందని ప్రజల డేటాను సేకరిస్తున్నారో సమాధానం చెప్పమంటే.. బూతులు తిట్టడం, భార్యల గురించి, వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న జగన్‌రెడ్డి.. తన బాధ్యత మరిచి, బరితెగించి ప్రభుత్వ సభలో ప్రతిపక్షాలను దూషించడం దారుణమన్నారు. ప్రతిపక్ష నేతల పెళ్లిళ్ల గురించి, భార్యల గురించి మాట్లాడే జగన్‌రెడ్డీ.... గతంలో బెంగళూరు యలహంక ప్యాలస్ కేంద్రంగా ఎలాంటి రాచకార్యాలు చేశావో ప్రజలకు తెలియదు అనుకుంటున్నావా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నపుడు ప్రజల మధ్య ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని సూచించారు. నాకు ఎవరూ లేరు, నేను పేదవాడిని



అంటున్న జగన్ కు... సాక్షి పత్రిక, టీవీ ఛానల్, భారతి సిమెంట్, సండూర్ పవర్స్ వంటి కంపెనీలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్... బాబాయి హత్యను రాజకీయం వాడుకుని సీఎం అయినంత మాత్రానా వేదాలు మాట్లాడితే చెల్లుతాయని అనుకోవడం బాధాకారమన్నారు.

## నాసిరకం కట్టడాలతో..

# ప్రజలను మోసం చేస్తున్న మంత్రి బుగ్గన

- నాసిరకంగా తామలపాకు రోడ్డు, ఇండోర్ స్టేడియం నిర్మాణాలు
- వర్షాకాలం రోడ్లపై తారు వేయకూడదనే అవగాహన లేని అధికారులు ఉండటం బాధాకరం
- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్ (చైతన్యరథం):** ప్రజల సోమ్ముతో నాసిరకం కట్టడాలు కట్టి ప్రజలను ఎంత వరకు మభ్య పెడతారూ బుగ్గన అంటూ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆరోపించారు. పట్టణంలో టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వలసల రామకృష్ణ మాట్లాడుతూ...డోన్ పట్టణంలో బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియం ప్రారంభం చేసి కనీసం ఏడు నెలలు కూడా కాలేదు... ఓపెనింగ్ చేశాక వచ్చిన మొదటి వర్షానికే లీకేజీ అయ్యి స్టేడియంలో ఉన్న గోడల నుండి నీరు రావడం చూస్తే బుగ్గన క్వాలిటీకి నిదర్శనమన్నారు. మొన్న వెంకటనాయుని పల్లె తమలపాకు రోడ్డు కొట్టుకపోవడం, ఇప్పుడు స్టేడియంలో గోడలనుండి నీరు లీకు కావడం చూస్తుంటే ఇది కేవలం ఆర్భాటాలకే తప్ప ఆచరణలో ఏమిలేదన్నారు. కాంట్రాక్టర్లతో కమిషన్లు తీసుకుని ఈ విధంగా నాసిరకం కట్టడాలు కట్టి ప్రజల సొమ్ము దోచుకుతినడం తప్ప వేరే ఏమీలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాసిరకం స్టేడియానికి ఎవరు బాధ్యత వహిస్తారు బుగ్గనా.. మీరా...?, కాంట్రాక్టర్ల లేక బిల్ పాస్ చేసిన అధికారులా అని ఆయన ప్రశ్నించారు. ఇదే కాక ఉన్న కూరగాయుల మార్కెట్‌ను నాలుగు సంవత్సరాల క్రితం కూలదోసి "గ్రౌండ్ ఫ్లోర్', " ఫస్ట్ ఫ్లోర్" కడతామని నమూనాను వదిలి నాలుగు సంవత్సరాల గడుస్తున్న ఇప్పటి వరకు కూడా గ్రౌండ్ ఫ్లోర్ కంప్లీట్ కాకుండా జనాలను, కూరగాయల వ్యాపారస్తులను రోడ్డుపాలు చేశారని అన్నారు. ఈ ఆరు నెలల్లో అయినా మీరు చూపించిన నమూనా ప్రకారం అవుతుందా లేక ఇలానే జనాలు రోడ్డు పాలు కావాల్సిందేనా అని ఆరోపించారు. మొన్న వేసిన వెంకటనాయునిపల్లె తమలపాకు రోడ్డు కొట్టుకు పోవడం మరువకముందే, ఇప్పుడు వెంకటా పురం రోడ్డు విషయంలో వానాకాలం తారు రోడ్డు వేయకూడదని కనీసం అవగాహన లేని కాంట్రాక్టర్ అధికారులను ఏ విధంగా చూడాలన్నారు. ముందు రోడ్డు వేస్తుంటే వెనుక పోయిన రోడ్డు ప్యాచ్ వర్క్ చేసుకోవాల్సిన దుస్థితి రావడం శోచనీయమన్నారు.

ఇకనైనా కూరగాయల మార్కెట్‌ను, హాస్పిటల్‌ను క్వాలిటీతో కట్టాలని డోన్ ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నామని సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి , గోవిందరెడ్డి, డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యలపై స్పందించాలని స్పందనలో మెమోరాండం

**- ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైబివి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పిలుపు)**



**కర్నూలు (చైతన్యరథం):** ఈ నెల 24వ తేదిన స్పందనలో సర్పంచుల సమస్యలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని కలెక్టర్లకు మెమోరాండం సమర్పించి నిరసన తెలియజేయాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని సర్పంచులకు ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, ఆం.ప్ర. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాల రావులు పిలుపునిచ్చినారు.రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలలోని సమస్యలు, గ్రామీణ ప్రజల ఇబ్బందులు, సర్పంచుల 15 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లోని కలెక్టర్లకు మెమోరాండం సమర్పించి నిరసన తెలియజేయడం జరుగుతుందని రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు తెలియజేసినారు. గ్రామపంచాయతీల నుంచి రాష్ట్ర ప్రభుత్వం దొంగలించిన సుమారు 15 వేల కోట్ల రూపాయలను తిరిగి గ్రామపంచాయతీలకు తక్షణమే ఇవ్వాలని, గ్రామవాలంటీర్లను, సచివాలయాలను గ్రామపంచాయతీలలో విలీనం చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను, పనులను గ్రామ పంచా యతీలకు ఇవ్వాలని, సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం 15 వేలు ఇవ్వాలని మొదలగు డిమాండ్లతో కూడిన మెమోరాండం లు కలెక్టర్లకు ఇవ్వడం జరుగు తుందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని, అన్ని రాజకీయ పార్టీల కు చెందిన సర్పంచులు రాజకీయా లకతీతంగా ఐక్యమై ఉమ్మడిగా మన గ్రామాల ప్రజల సమస్యల సాధన కోసం 24వ తేదీన కలెక్టర్లకు మెమోరాండంలు సమర్పించి, నిరసన తెలియజేసే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీలు రాష్ట్రంలోని సర్పంచులకు పిలుపునిచ్చినారు.

# అనిత చేపట్టిన నిరసనకు సంఘీభావం తెలిపిన సౌమ్య

**- వివిధ హోదాలలో ఉన్న టీడీపీ మహిళా నేతల బృందంతో సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**విజయవాడ (చైతన్యరథం):** అలంకార్ సెంటర్ ఎదురుగా ధర్నా చౌక్ నందు మహిళల ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మహిళా ద్రోహి జగన్ అంటూ మాజీ శాసనసభ్యురాలు, రాష్ట్ర టీడీపీ మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత చేపట్టిన నిరసన దీక్ష కార్యక్ర'మానికి వివిధ హోదాలలో ఉన్న తెదేపా మహిళా నేతల బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు. మహిళల ఆత్మగౌరవం కోసం దీక్ష చేస్తున్న నా సోదరి మాజీ శాసనసభ్యురాలు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకి పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నానని సౌమ్య అన్నారు.

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయింది వంటిల్లు దాటి మహిళలు అంతరిక్షంలో కూడా వెళ్తున్నారు. కానీ గత నాలుగు సంవత్స రాలుగా ఆంధ్రప్రదేశ్లో ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక మహిళల మీద జరుగుతున్న దాడులు,అత్యాచారాలు చూస్తే సిగ్గు పడుతున్నామ న్నారు.ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధంగా మానసికంగా దెబ్బతీయాలని చూస్తున్నారని ఆమె వాపోయారు.

ఈ మధ్య నందిగామకు చెందిన ఒక జర్నలిస్టు, నా సోదరి అనిత మీద అసభ్యకరంగా ఒక వార్త రాశారు దాని మీద అంతకు ముందు జరిగిన పరిణామాల మీద అనేక రకాలుగా అధికారులకు కంప్లైంట్ చేయడం జరిగింది. డిజిపికి కూడా కంప్లైంట్ ఇచ్చాం కానీ వారి చర్యలు శూన్యం. చివరికి వాళ్ళ ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు చూపిస్తే వారు ఇచ్చిన సమాధానం చాలా బాధాకరమని సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంటికి వెళ్లి ప్రశ్నిస్తే తరువాత రోజు ధర్నాలు దీక్షలు చేశారు మరి సాటి దళిత మహిళ మీద రాసిన వార్తలకు సమాధానం ఏం చెప్తారని ఆమె ప్రశ్నిం చారు. అందుకే రాబోయే రోజుల్లో మహిళల మీద ఎవరు ఇటువంటి చర్యలకు ఏ పార్టీ వాళ్ళు పాల్పడి న కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆమె అన్నారు.



# ఘర్షణలో గాయపడ్డ పార్టీ శ్రేణులను పరామర్శించిన టీడీపీ నేతలు

- వైసీపీ చేసే దారుణాలకు హద్దు అదుపు లేకుండా పోయిందనడానికి నరసరావుపేట ఘటనే ఉదాహరణ
- రాష్ట్రంలో బీసీలు బ్రతికే పరిస్థితి లేదు
- గాయపడిన వారిని పరామర్శించిన టీడీపీ బృందం



**పల్నాడు (చైతన్యరథం):** నరసరావుపేట టీడీపీ, వైసీపీ ఘర్షణలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ శ్రేణులను మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ అరవింద్ బాబు పరామర్శించారు. అనంతరం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ** ..నరసరావుపేట ఘర్షణలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొన్నాడని, వైసీపీ అరాచకానికి నరసరావుపేట ఘర్షణ ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. పల్నాడులో వైసీపీ చేసే దారుణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, మా వాళ్ళు కేసులు పెడితే కనీసం తీసుకోవడం లేదన్నారు. టీడీపీ శ్రేణుల తలకాయలు పగిలినా వైసీపీ శ్రేణుల పై దొమ్మి కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో బిసిలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. మాచర్లలో మా పార్టీకి చెందిన బిసి వ్యక్తిని పట్టపగలే గొంతు కోసి చంపారన్నారు. రాష్ట్రంలో పోలీసులు పూర్తిగా చేతకాని వారిలా మారిపోయారన్నారు. పల్నాడులో బీసీల పై జరుగుతున్న దాడుల గురించి ఒక బిసి మంత్రి విడుదల రజిని మాట్లాడలేదని, అన్ని వ్యవస్థల ను సీఎం చేతిలో పెట్టుకుని ఒక నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ వర్గీయుల పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు.

**నరసరావుపేట టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ..** ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో గెలవడు అనే అక్కసుతో ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని, చల్లా సుబ్బారావు ఎమ్మెల్యే అనుచరులు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నప్పుడు పట్టుకున్నాడనే అతన్ని టార్గెట్ చేశారన్నారు. వైసీపీ శ్రేణుల దాడిలో ప్రధాన పాత్ర పోలీసులదేనని, నరసరావుపేటలో నాలుగేళ్ళుగా ఎన్నో అక్రమా లను ఎదుర్కొన్నాం అని అన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని అన్నారు.

**మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ** .. పల్నాడు ఎస్పీ తీరు, నేరస్తులను వదిలిపెట్టి బాధితుల పైనే హత్యా యత్నం కేసులు పెట్టేలా ఉందన్నారు. అరాచకాలను ప్రశ్నించినందుకు మా వాళ్ల పై దాడులు చేస్తున్నారని, పల్నాడులో బిసిలను వైసీపీ నేతలు ఊచకోత కోస్తున్నారన్నారు. ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ హయాంలో పోలీసులు ఎక్కడెక్కడ ఏ తప్పులు చేశారో వాటన్నింటినీ దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ** .. మా పార్టీ వ్యక్తుల మీద దాడి చేసి తిరిగి మా వాళ్ళ మీద హత్యాయత్నం కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. అరవింద్ బాబు ఏప్పుడూ గొడవలు చేసే వ్యక్తి కాదని, ఎమ్మెల్యే భూదందలను మా పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటున్నందుకే మా పార్టీ వాళ్ల పై దాడులు చేశారన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరాచకాలకి అడ్డుఅదుపు లేకుండా పోయిందని, ఘటనా స్థలంలో ఉండి పోలీసులు చూస్తూ కూర్చున్నార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్సులు వేల్పుల సింహాద్రి యాదవ్, మానుకొండ శివప్రసాద్, కార్యదర్సులు తురక వీరాస్వామి, నల్లపాటి రాము, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, అధికార ప్రతినిధి ముత్యం శ్రీనివాసరావు, రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్లు గుర్రపుశాల రామకృష్ణా, తుపాకుల అప్పారావు, ప్రసన్నాంజనేయరాజు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, తిరుమలకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల చేర్పులు, తొలగింపుపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

- మంగళగిరిలో శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం




**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్లరాజు అధ్యక్షతన శుక్రవారం క్లస్టర్, యూనిట్, వార్డు అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లతో ఓటర్ వేరిఫికేషన్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 21 వరకు నెల రోజుల పాటు నిర్వహించే ఓటరు జాబితాలోని తొలగింపులు, చేర్పులు, టెలిగ్రామ్, మన టీడీపీ, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ, పరిశీలనపై పార్టీ నాయకులు, వార్డు స్థాయి నాయకులు, బూత్‌లెవల్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. 18 ఏళ్లు వయసు పూర్తి చేసుకున్న వారందరికీ ఓటు హక్కు పొందేలా బూత్ ఇన్‌చార్జ్‌లు బాధ్యత తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లను తొలగించేలా తగిన ఫార్మెట్‌లో సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో బూత్ ఇన్‌చార్జ్‌లు ప్రతి రోజు కూడా బి.ఎల్.ఓలతో కలిసి పనిచేయాలని బూత్ ఇన్‌చార్జ్‌లకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకమని తెలిపారు.

## మహిళలు మహాశక్తిలా మారి ప్రజల్లో చైతన్యం తేవాలి

- కావలి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు



**కావలి (చైతన్యరథం):** రాష్ట్రంలోని మహిళలు పార్టీ బలోపేతానికి మహాశక్తిలా మారి ప్రజల్లో పార్టీపై చైతన్యం కలిగేలా చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు సూచించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆధ్వర్యంలో పార్టీ మహిళా నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, రూరల్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వాయిల రుక్మనమ్మ, మహిళా నేతలు కొల్లూరు అశ్విని, అమర జ్యోతి, కట్టమూరు శ్రీదేవి, శ్రీలక్ష్మి, రాధమ్మ, సుప్రజ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అసమర్థ పాలనతో విద్యావ్యవస్థ అతలాకుతలం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలమూరులోనే కొనసాగాలి
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



**ఆలమూరు (చైతన్యరథం):** ప్రభుత్వ అసమర్ధ పాలన, నిర్ణయాలతో విద్యా వ్యవస్థ అతలాకుతలం అవుతుందని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి కొత్త కొత్త ప్రాజెక్టులు, సంస్థలు తీసుకురావాలే కానీ ఉన్న సంస్థలు సైతం తరలిపోతుంటే నిమ్మకు నీరెత్తినట్టు స్థానిక శాసనసభ్యులు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు. ఆలమూరు మండల ప్రజల దశాబ్దాల కల అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందన్నారు. తరువాత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళాశాల అభివృద్ధి కోసం అధ్యాపకులను ఏర్పాటు చేయడం, మౌలిక సదుపా యాలను కల్పించడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత నాలుగేళ్లలో కళాశాలకు కావలసిన ఏ విధమైన సదుపాయాలను గాని, సౌకర్యాలను గాని ఈ ప్రభుత్వం కల్పించలేదని, నూతన అధ్యాపక పోస్టుల శాంక్షన్ గాని, శాశ్వత భవనాల నిర్మాణానికి కావలసిన చర్యలు కానీ ఈ ప్రభుత్వం చేపట్టకపోవడం దారుణమన్నారు. చివరికి ఈ కళాశాల అమలాపురం తరలిపోనుంది అని తెలిసిన సమయంలో సైతం స్థానిక శాసనసభ్యుడు నోరు తెరవకపోవడం దారుణమన్నారు. కళాశాల తరలిపోతుంది అని తెలిసిన వెంటనే స్థానిక శాసనసభ్యుడు ,ఆలమూరు మండల పెద్దలు అందరం కలిసి ఈ కళాశాలను నిలబెట్టుకోవడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో అవన్నీ కలిసి చేద్దామని తాను పిలుపు ఇచ్చానని అయినా స్థానిక శాసనసభ్యులు కనీసం ఈ అంశంపై దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. సాధారణం గా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్కువగా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తూ ఉంటారని, అలాగే విద్యార్థినులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడానికి అవకాశం లేక దగ్గరగా ఉన్న కళాశాలలో విద్యను అభ్యసిస్తూ ఉంటారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరలి పోవడం వల్ల బడుగు బలహీన వర్గాలకు, పేద వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనూ బార్ లేదని, కానీ రావులపాలెంలో బార్ ఏర్పాటు చేస్తున్నారని, ఆలమూరులో ఉన్న కళాశాలను తరలించేస్తు న్నారని ప్రస్తుత యువతకు విద్య కావాలా? బార్లు కావాలా? అనేది ప్రజలు ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. కొత్త సంస్థలు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం మానేసి ఉన్న సంస్థలను తరిమి వేస్తూ ఉంటే ఇక ఈ నియోజకవర్గం ఇక్కడి యువత,భావితరాలు ఏ దుస్థితిలోకి దిగజారి పోతున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలమూరు నుంచి ఈ కళాశాల తరలించరాదని బండారు డిమాండ్ చేశారు. వెంటనే స్థానిక శాసనసభ్యులు పూనుకొని కళాశాల గురించి ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉన్నత విద్యాశాఖ మంత్రితో మాట్లాడి ఆలమూరు ప్రభు త్వ కళాశాల ఆలమూరులోనే ఉండేలాగా, అదే విధంగా ఈ కళాశాల అభివృద్ధికి శాశ్వత భవనా లు ఏర్పడేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కళాశాల తరలింపు ఆగే వరకు తెలుగుదేశం పార్టీ ఈ అంశంపై తప్పకుండా పోరాడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలమూరు తెలుగుదేశం మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్న కష్టాలు మీకు పట్టవా?

- కనీసం కాలువల్లో పూడిక తీయలేరా?
- వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్రోక్లైన్ ఏర్పాటు



**గుడివాడ (చైతన్యరథం) :** ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్షిణ భారతదేశ ధాన్యాగారమైన కృష్ణాజిల్లా నేడు సరైన పంటలు పండక వెలవెలబోతుంది. వైసీపీ పాలనలో రైతులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. వనరులు ఉన్నా... అవి సకాలంలో రైతలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని నియోజకవర్గ టీడీపీ నేత వెనిగండ్ల రాము ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ మొదలైన సమయంలో సైతం ప్రభుత్వం పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. సకాలంలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో దాదాపు 120 వందల ఎకరాల సాగుభూమి నీరు అందక బీడుగా మారిపోయే ప్రమదం ఉందన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలం అంగులూరు- నూజెళ్ల రోడ్డులోని మొండి కాలువలో భారీగా పేరుకుపోయిన తూడు, గుర్రపు డెక్క రైతులతో కలిసి వెనిగండ్ల రాము పరిశీలించారు. ఆయకట్టు శివారు ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని, ఏటా పంటలు నష్టపోతున్నామని, యంత్ర పరికరాలతో డ్రైన్లు శుభ్రపరచాలంటూ ఈ సందర్భంగా రైతులు రామును కోరారు. దీనిపై స్పందించిన ఆయన... కాలువల పూడిక తీతకు వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్రోక్లైన్ ఏర్పాటు చేస్తామని, పార్టీలకతీతంగా రైతులకు అవసర మైనన్ని రోజులు ఉచితంగా ప్రోక్లైన్ సమకూరు స్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సహకరించిన రాముకు పొలిమెట్ల, కుచికాయలపూడి, నుజెళ్ళ అంగులూరు, సిరిచింతల గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## డోర్ టూ డోర్ ఓటర్ వేరిఫికేషన్



**మడకశిర (చైతన్యరథం):** గౌడన హళ్లి పంచాయతీలో ఓటర్ డోర్ టూ డోర్ వెరిఫికేషన్లో నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ మరియు క్లస్టర్ ఇంచార్జీలు నాగరాజు, నరేష్ కన్నా, ప్రధానకార్యదర్శి కోట్ల రంగేగౌడ్, యూనిట్ ఇంచార్జ్ అశ్వార్థనారాయణ మాజీ సర్పంచ్ సోమశంకర్ , పంచాయతీ అధ్యక్షులు నరసింహప్ప, ఈరమాలేగౌడ్, బూత్ ఏజెంట్ హరీష్, నాగప్ప, చిన్న నరసింహప్ప, నరసింహమూర్తి, ఈరన్న, నాగరాజు, రామాంజి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం.. మద్దతివ్వండి

- ఎస్సీ పల్లి లో కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన (చైతన్యరథం):** ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపవలసిన సమయం ఆసన్నమైందని పెడన నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన మండలంలోని ఎస్సీ పల్లి గ్రామంలో శుక్రవారం నాడు భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని దిరిసవల్లి మూలమరిగుంట ఎస్సీ పల్లి గ్రామాల్లో ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ పార్టీ ప్రచార యాత్రను చేశారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అనుసరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు దారం ఏడుకొండలు, మున్సిపల్ మాజీ చైర్మన్ హన్ను, మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, నియోజకవర్గ పరిశీలకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కట్టా సతీష్, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కూనప రెడ్డి వీరబాబు, గూడూరు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జోగి గౌరీ శంకర్ పామర్తి



వెంకటేశ్వరావు ,యరగాని వీరరాఘవులు, చింతల వెంకటరత్నం సమ్మెట రాంబాబు బడుగు వంశీ మురాల ఫణి బొర్రా కాశీ యరగని వంశీ అనగాని అంకాలు పరసా చిన్నా కన్నెపోటి సాయికిరణ్ యాదవ్ నందిగామ సర్పంచ్ బొడ్డు చినబాబు చెన్నూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు చెన్నూరు శేఖర్ భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# శ్రీలంక అధ్యక్షుడితో ప్రధాని భేటీ

## - ఒకరి కోసం మరొకరు కలిసి పని చేద్దాం -



**న్యూఢిల్లీ** : భారత దేశం, శ్రీలంక పరస్పర భద్రతా ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య పెట్రోలియం లైన్, ల్యాండ్ బ్రిడ్జ్ కనెక్టివిటీ అచరణ సాధ్యత గురించి ఇరు దేశాలు అధ్యయనం చేయనున్నాయని అన్నారు. తమికుల ఆకాంక్షలను శ్రీలంక ప్రభుత్వం నెరవేర్చుతుందనే అశాభావాన్ని వ్యక్తం చేశారు. సమానత్వం, న్యాయం, శాంతి కోసం ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతో సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం విక్రమసింఘే శుక్రవారం న్యూఢిల్లీకి వచ్చారు. మోదీతో సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంపొందించు కోవడం కోసం ఓ 'విజన్'పై అంగీకారం కుదిరిందని విక్రమసింఘే అన్నారు.

శ్రీలంకలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవల వినియోగంపై భారత్‌తో ఒప్పందం కుదిరిందని, దీనివల్ల ఫిన్‌టెక్ కనెక్టివిటీ పెరుగుతుందని మోదీ అన్నారు. తమిళనాడులోని నాగపట్టణం, శ్రీలంకలోని కంకేసంటురాయ్ మధ్య ప్యాసింజర్ ఫెర్రీ సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు ఇరు దేశాలు ప్రకటించాయి. విక్రమసింఘే మాట్లాడుతూ.. శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నపుడు భారతదేశం అందించిన సహాయానికి ధన్యవాదాలు తెలిపారు. భారత్ 2022 జనవరి-జూలై మధ్య కాలంలో తమ దేశానికి 4 బిలియన్ డాలర్ల సత్వర సాయం అందజేసిందన్నారు.

భారత దేశంలోని దక్షిణ ప్రాంతం నుంచి తమ దేశానికి మల్టీ-ప్రాజెక్టు పెట్రోలియం పైప్‌లైన్‌ను నిర్మిం చడం వల్ల తమ దేశానికి నమ్మకమైన, అందుబాటు ధరల్లో ఉండే ఇంధన సరఫరాకు భరోసా లభిస్తుందని తాను, మోదీ విశ్వసిస్తున్నామని విక్రమసింఘే అన్నారు.

గత సంవత్సరం ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో శ్రీలంకకు ఎదురైన అసాధారణ అనుభవాలను మోదీకి వివరించా నన్నారు. ఈ సవాళ్లను అధిగమించడం కోసం తన ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలను కూడా తెలియజేశానని చెప్పారు. తమ దేశం ఆధునిక చరిత్రలో అత్యంత తీవ్రమైన సవాలును ఎదుర్కొన్న కాలంలో భారతీయులు, భారత ప్రభుత్వం అందజేసిన సహకారానికి ధన్యవాదాలు చెప్తున్నానని విక్రమసింఘే అన్నారు.

**అదానీతో విక్రమసింఘే భేటీ** : భారతీయ పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీతో కూడా విక్రమసింఘే సమావేశమయ్యారు. శ్రీలంకలో అదానీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాద నలు వచ్చాయని, ప్రస్తుతం అదానీ గ్రూప్ శ్రీలంకలో కంటెయినర్ టెర్మినల్‌ను, 500 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును నిర్మిస్తోందని విక్రమసింఘే అన్నారు.

## నేరుగా కైలాస పర్వతాన్ని వీక్షించేలా వ్యూపాయింట్‌కు రంగం సిద్ధం!

- ఇండియా - చైనా సరిహద్దుల్లో లిపులేక్ పాస్ వరకు రోడ్డు నిర్మాణం
- రోడ్డు పూర్తియితే భారత భూభాగం నుంచే నేరుగా కైలాస పర్వతాన్ని వీక్షించే అవకాశం
- శరవేగంగా రోడ్డును నిర్మిస్తున్న బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్



ప్రతి నిత్యం శివుడి అరాధించే హిందువులకు అత్యంత పవిత్రమైన క్షేత్రం కైలాసగిరి. సాక్షాత్తు శివుడు కొలువుంటాడని నమ్మి విశ్వసించే కోట్లాది మంది ఈ 'కైలాస్ మానస సరోవరాన్ని' ఇకపై భారత్ నుంచే దర్శించుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పర్వతక్షేత్రాన్ని వీక్షించేందుకు భారత భూభాగం నుంచే రోడ్డు మార్గాన్ని వేస్తున్నారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇది ఈ సెప్టెంబర్ కల్లా సిద్ధమవుతుందని భావిస్తున్నారు. భారత్ - చైనా సరిహద్దుల్లో ఉన్న కేఎంవీఎన్ హట్స్ నుంచి లిపులేక్ పాస్ వరకు అరున్నర కిలోమీటర్ల మేర రోడ్డును నిర్మిస్తున్నారు.

ఈ మార్గం నుంచి కైలాస పర్వతాన్ని వీక్షించవచ్చునని భావిస్తున్నారు. కైలాస్ వ్యూపాయింట్ ను భారత ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. లిపులేక్ పాస్ ద్వారా చేపట్టాల్సిన కైలాస్ మానస సరోవర యాత్ర కరోనా కారణంగా వాయిదా పడింది. దీంతో, మన భూభాగం నుంచి కైలాసగిరిని వీక్షించేందుకు వ్యూపాయింట్‌ను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి రంగం సిద్ధం చేసింది.

## మోదీ బాధ నిజమైతే.. ఆ రాష్ట్ర సీఎంను బర్తరఫ్ చేసేవారు? : మల్లిఖార్జున్ ఖర్గే

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోదీవి తప్పుడు ఆరోణలు అన్న ఖర్గే
-80 రోజులుగా మణిపూర్ మండిపోతున్నా, నోరు మెదపని ప్రభుత్వం



**ఢిల్లీ** : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిజంగానే తీవ్రంగా పరిగణిస్తే తొలుత ఆయన అ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను డిస్మస్ చేయాల్సిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై తప్పుడు ఆరోపణలు చేయడం మాని ముందు మణిపూర్ సీఎంను బర్తరఫ్ చేయాలని ఆయన కోరారు.

మణిపూర్ ఘటనపై ప్రధాని నేడు పార్లమెంటులో ప్రకటన చేస్తారని దేశం ఎదురుచూస్తోందన్నారు. 80 రోజులుగా మణిపూర్ మండిపోతున్నా ప్రభుత్వం నోరు మెదపలేదని, పూర్తి నిస్సహాయం గా ఉండి పోయిందని, ఎలాంటి పశ్చాత్తాపం చెందలేదని ఆయన మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నేడు పార్లమెంటులో ప్రధాని మోదీ దీనిపై ప్రకటన చేస్తారని దేశం మొత్తం ఆశిస్తోందని ట్వీట్ చేశారు. మోదీ నిజంగానే మణిపూర్ ఘటనపై బాధపడి ఉంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై అసత్య ఆరోపణలు మాని బీరేన్ సింగ్‌ను డిస్మస్ చేసి ఉండేవారని అయన ఆరోపించారు.

## భారత్‌లో పెరుగుతున్న ముస్లిం జనాభా



ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించిన సంగతి తెలిసిందే. 142.86 కోట్ల జనాభాతో చైనాను ఇండియా రెండో స్థానానికి నెట్టేసింది. ఇదే సమయంలో మన దేశంలో ముస్లింల జనాభా కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఈ విషయాన్ని లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. టీఎంసీ ఎంపీ మాలారాయ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ.. 2011లో 17.2 కోట్లుగా వున్న ముస్లింల జనాభా 2023 నాటికి 19.7 కోట్లకు చేరుకుంటుందని చెప్పారు. 2011లో మొత్తం జనాభాలో ముస్లింల జనాభా 14.2 శాతంగా ఉంద ని 2023లో కూడా అదే నిష్పత్తిలో ముస్లిం జనాభా ఉంటుందని తెలిపారు. దేశ మొత్తం జనాభాతో సమ నిష్పత్తిలో ముస్లిం జనాభా పెరుగుతోందని చెప్పారు.

అంతర్జాతీయం

చైతన్యరథం

ఇరాన్ ప్రయత్నాలను ఎదుర్కోవడానికి

# గల్ఫ్‌కు యుద్ధనౌకలు, మెరైన్‌లను పంపుతున్న అమెరికా



మిడిల్ ఈస్ట్‌లో వాణిజ్య నౌకలను స్వాధీనం చేసుకునేందుకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో భద్రతను పెంచేందుకు అమెరికా అదనపు యుద్ధ నౌకలను, వేలాది మెరైన్‌లను అక్కడికి పంపుతోంది. యుఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం యుఎస్ఎస్ బటాన్ ఉభయచర సంసిద్ధత సమూహం, 26వ మెరైన్ ఎక్స్‌పెడిషనల్ యూనిట్‌ను గల్ఫ్ ప్రాంతంలో మోహరించడానికి రక్షణ కార్యదర్శి లాయిడ్ అస్టిన్ గురువారం ఆమోదం తెలిపారు. సంసిద్ధత సమూహంలో మూడు నౌకలు ఉంటాయి, ఇందులో బాటాన్ అనే ఉభయచర దాడి నౌక ఉంది. ఒక సాహసయాత్ర యూనిట్ సాధారణంగా 2,500 మంది మెరైన్‌లను కలిగి ఉంటుంది. యుఎస్ సెంట్రల్ కమాండ్ విస్తరణ "ప్రాంతంలో మరింత ఎక్కువ సౌలభ్యం, సముద్ర సామర్థ్యాన్ని" అందిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. కానీ యుఎస్ అధికారులు దళాల కదలికలను చర్చించడానికి అజ్ఞాత షరతుపై విస్తరణలో పాల్గొన్న యూనిట్లను వివరించారు.

బటాన్‌తో పాటు, ఈ బృందంలో యుఎస్ఎస్ మెసా వెర్డే, యుఎస్ఎస్ కార్టర్ హాల్ అనే మరో రెండు యుద్ధనౌకలు ఉన్నాయి. ఈ బృందం ఈ నెల ప్రారంభంలో వర్జీనియాలోని నార్ఫోక్ నుండి బయలుదేరిందని, మూడు నౌకలు గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతాయో లేదో గురువారం అస్పష్టంగా ఉందన్నారు. ఈ ప్రాంతానికి యుఎస్ఎస్ థామస్ హడ్నర్ అనే డిస్ట్రాయర్, అనేక ఎఫ్-35, ఎఫ్-16 ఫైటర్ జెట్‌లను పంపేందుకు ఇటీవలి వారాల్లో తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఈ విస్తరణ జరిగిందన్నారు. ఇరాన్ కార్యకలాపాలకు ప్రతిస్పందనగా అనేక వారాలపాటు ఎ-10 దాడి విమానాలు కూడా ఉన్నాయన్నారు. ఇరాన్ ఈ నెల ప్రారంభంలో హార్ముజ్ జలసంధి సమీపంలో రెండు చమురు ట్యాంకర్లను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించిందని, వాటిలో ఒకదానిపై కాల్పులు జరిపింది. ఈ యుద్ధ విమానం జలమార్గం గుండా కదులుతున్న వాణిజ్య నౌకలకు ఎయిర్ కవర్‌ను అందించడానికి ఉద్దేశించబడింది, ఆ ప్రాంతంలో ఇరాన్‌కు నిరోధకంగా సైన్యం యొక్క దృశ్యమానతను పెంచుతుంది. సెంట్రల్ కమాండ్‌కు అధిపతిగా ఉన్న జనరల్ ఎరిక్ కురిల్లా మాట్లాడుతూ, అదనపు బలగాలు "విశిష్ట సామర్థ్యాలను అందిస్తాయి, ఇవి ఈ ప్రాంతంలోని మా భాగస్వామి దేశాలతో పాటు, అంతర్జాతీయ వాణిజ్యం యొక్క స్వేచ్ఛా ప్రవాహాన్ని మరింతగా పరిరక్షిస్తాయి, నిబంధనల ఆధారిత అంతర్జాతీయ క్రమాన్ని సమర్థిస్తాయి, ఈ ప్రాంతంలో ఇరాన్ అస్థిరపరిచే కార్యకలాపాలను నిరోధించాయి అని అన్నారు.

## సముద్రంపై తెలుతున్న $946 మిలియన్ల విలువైన కొకైన్



**రోమ్:** సిసిలీ దక్షిణ తీరంలో రికార్డు స్థాయిలో 5.3 టన్నుల కొకైన్ రవాణాను ఇటలీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 850 మిలియన్ యూరోలు ($946 మిలియన్లు) వుంటుంది. బుధవారం దక్షిణ అమెరికా నుండి బయలుదేరిన ఓడను పోలీసులు ట్రాక్ చేస్తున్నా ఒక నిఘా విమానం దాని డెక్ నుండి సిసిలీ సముద్రంలోకి విసిరివేస్తూ ప్యాకేజీలను వెయిటింగ్ ఫిషింగ్ ట్రాలర్ ద్వారా సేకరించడానికి గుర్తించారు. ట్రాలర్‌ను ఆపివేసి, ఓడలో కొంత ప్యానెలింగ్ వెనుక దాచిన కంపార్ట్‌మెంట్‌లో పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ని, ఐదుగురిని అరెస్టు చేసినట్లు గార్డియా డి ఫినాంజా అధికారులు తెలిపారు. ఎన్నో కుటుంబాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ మన సమాజానికి శాపంగా మారాయని సిసిలియన్ రీజినల్ ప్రెసిడెంట్ రెనాటో షిఫానీ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఈ ఆపరేషన్‌ని ప్రశంసించారు.

## ఇటలీలో టెన్నిస్ బాలు పరిమాణంలో వడగళ్లు

- 110 మందికి పైగా గాయలు



**ఇటలీ:** ఉత్తర ఇటలీలోని ఒక ప్రాంతంలో బుధవారం రాత్రి టెన్నిస్ బాల్ సైజులో వడగళ్ల వర్షం పడడంతో కనీసం 110 మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం, వ్యక్తిగత గాయాల కారణంగా సహాయం కోసం 500 కంటే ఎక్కువ కాల్‌లకు అత్యవసర సేవలు స్పందించామని వెనెటో ప్రాంతీయ పౌర రక్షణ అధికారులు తెలిపారు. కార్మికులు తుఫానులో తీవ్రంగా దెబ్బతిన్న చెట్లను, ఇతర మొక్కలను విరిగిన కిటికీల నుండి అద్దాలను తొలగిస్తున్నారు. మా పర్వత ప్రాంతాలపై ప్రభావం చూపిన చెడు వాతావరణం ఇప్పుడు మైదాన ప్రాంతాలను కూడా తాకింది, దీనివల్ల కొంతమందికి గాయాలయ్యాయి," అని జైయా తెలిపారు. చాలా గాయాలు గాజు పగిలిపోవడం, ప్రజలు వడగళ్లపై జారడం వల్ల సంభవించాయని చెప్పారు. సైకిల్‌పై వెళుతున్న 53 ఏళ్ల వ్యక్తి తుఫానులో చనిపోయాడు, అతనిని వారి కారుతో అనుసరిస్తున్న అతని భార్య అతనిపైకి దూసుకెళ్లింది, యూరప్ ఈ సంవత్సరం వాతావరణంలో నాటకీయ మార్పులను చూసిందన్నారు.

## చైనాలో ఉష్ణోగ్రతలు ప్రభావంతో లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్



**చైనా:** వేడి సేగలకు బీజింగ్‌లో, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డులను బద్దలు కొట్టడంతో ప్రస్తుతం ఫేస్‌కినిస్ హాటెస్ట్ కొత్త ఫ్యాషన్ ట్రెండ్‌గా మారింది. పాదరసం 35 సెల్సియస్ (95 ఫారెన్‌హీట్) కంటే ఎక్కువ పెరగడం, దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఉపరితల ఉష్ణోగ్రత 80C వరకు పెరగడంతో, ట్యాన్ రాకుండా ఉండటానికి పోర్టబుల్ ఫ్యాన్‌లను నివాసితులు, సందర్శకులు మోసుకెళ్లారు, తమను తాము కప్పుకున్నారు.

ఫేస్‌కినిస్ ధరించేవారి కళ్లు, ముక్కుకు రంధ్రాలు ఉన్న ఫుల్ ఫేస్ మాస్క్‌లు, చేతులను కప్పి ఉంచే స్లీవ్‌లు, అలాగే ఫాబ్రిక్‌తో తయారు చేసిన వెడల్పు అంచులు ఉన్న టోపీలు, తేలికపాటి జాకెట్‌లు ముఖ్యంగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

"రెండు లేదా మూడు సంవత్సరాల క్రితం మహమ్మారితో పోలిస్తే, ఈ సంవత్సరం చాలా మెరుగ్గా ఉంది. ఈ సంవత్సరం అమ్మకాల పరిమాణం ఖచ్చితంగా చాలా పెరిగింది" అని టోపీలు విక్రయించే దుకాణంలో వాంగ్ అనే తన ఇంటిపేరును ఇచ్చిన ఒక విక్రయదారులు అన్నారు. తూర్పు ఆసియాలో చాలా మంది మహిళా వినియోగదారులు, పొరుగు దేశాలలో కూడా ఫేస్‌కినిస్ ఉత్పత్తులు బాగా ప్రాచుర్యం పొందాయి.

తూర్పు ఆసియాలోని అనేక మంది మహిళా వినియోగదారులలో ఫెయిర్ స్కిన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం కూడా సూర్యరశ్మి రక్షణ ఉత్పత్తుల ప్రజాదరణకు దోహదపడింది. దక్షిణ కొరియా వంటి దేశాలలో, సూర్యరశ్మిని రక్షించడం అనేది ఒక సాధారణ అభ్యాసం, ముఖవర్ణాన్ని అందంగా ఉంచుకోవాలనే కోరికతో ఫేస్‌కినిస్‌ని ఉపయోగించడం జరుగుతుందన్నారు. లి జుయాన్ అనే 17 ఏళ్ల విద్యార్థి, చర్మ వ్యాధులు, సూర్యరశ్మిల గురించి తన ఆందోళనను వ్యక్తం చేసింది, అందుకే విద్యార్థి, తన తల్లి బీజింగ్‌లోని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించినప్పుడు వారి ముఖాలను చాలా వరకు కప్పి ఉంచే ముసుగులు ధరించారని చేప్పారు.

చైతన్యరథం


ఈ పేద సియం
అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి
ఎలా అయ్యాడు?
2004కు ముందు డబ్బులు లేక
హైదరాబాద్‌లో ఇల్లు అమ్మకానికి
ఇప్పుడు 2023లో ఆస్తులు
భారతి సిమెంట్స్
రుషికొండపై మరో ప్యాలెస్
ఇడుపులపాయ ప్యాలెస్
లోటస్ పాండ్‌లో 64 గదుల ప్యాలెస్
సాక్షి పత్రిక సాక్షి టీవీ
బెంగుళూరులో 30 ఎకరాల్లో ఎలహంక ప్యాలెస్
కడపలో ప్యాలెస్
చెన్నైలో కొత్తగా కడుతున్న ప్యాలెస్
తాడేపల్లి ప్యాలెస్
మరెన్నో దొంగ కంపెనీలు
పవర్ ప్లాంట్లు